RNI NO. TELTEL/2022/83470 ●manasakshi.in

# మనసాక్షి
మీకోసం

తెలుగు దినపత్రిక ఎడిటర్: మల్లె నాగిరెడ్డి



బిఆర్ఎస్‌లోకి వెళ్లి జీవన్ రెడ్డి తప్పు చేశారు

3లో



వాటర్ బిల్లు బకాయిల పేరుతో మెసేజ్‌లు

3లో

నల్గొండ హైదరాబాద్ సంపుటి : 4. సంచిక :206 ఆదివారం 12 ఏప్రిల్ 2026 పేజీలు 8 వెల: రూ.1.00 epaper.manasakshi.in

# నేరుగా.. జోరుగా

'అమెరికా ఫస్ట్' అయితే డీల్‌కు సిద్ధం అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నినాదమైన 'అమెరికా ఫస్ట్'కు ఆ దేశం కట్టుబడి ఉంటే అమెరికాతో ఒప్పందానికి సిద్ధమని ఇరాన్ ఉపాధ్యక్షుడు రెజా ఆరిఫ్ స్పష్టం చేశారు. ఇజ్రాయెల్ ఫస్ట్ అంటే మాత్రం ఒప్పందానికి అంగీకరించబోమని పేర్కొన్నారు. చర్చలు విఫలమైతే ప్రపంచం భారీగా నష్టపోవాల్సి వస్తుందని హెచ్చరించారు.



1979 తర్వాత అమెరికా, ఇరాన్ ప్రత్యక్ష చర్చలు తొలిసారి షురూ

ఇస్లామాబాద్‌లో జేడీ వాన్స్, ఘాలిబఫ్ బృందాల భేటీ

పాల్గొన్న పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్

విదేశాల్లోని ఇరాన్ ఆస్తుల విడుదలకు అమెరికా అంగీకారం?

మరో రోజుకు పొడిగించాలని సూచించిన పాకిస్థాన్

హర్మూజ్‌ను క్లియర్ చేస్తున్నామన్న ట్రంప్

ఇస్లామాబాద్: యుద్ధం ముగింపునకు అమెరికా, ఇరాన్ మధ్య చరిత్రాత్మక సమావేశం శనివారం పాకిస్థాన్ రాజధాని ఇస్లామాబాద్‌లో జరిగింది. ముందుగా అనుకున్నట్లుగా పరోక్షంగా కాకుండా ఇరు దేశాల ప్రతినిధులు ప్రత్యక్షంగా భేటీ కావడం విశేషం. ఈ చర్చల్లో అమెరికా బృందానికి ఆ దేశ ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, ఇరాన్ బృందానికి ఆ దేశ పార్లమెంటు స్పీకర్ ఘాలిబఫ్, విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ నాయకత్వం వహించారు. చర్చల్లో పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ పాల్గొన్నారు. చర్చల సందర్భంగా కీలక అంశాలకు సంబంధించిన తమ తమ డిమాండ్లను రెండు దేశాలు పరస్పరం పంచుకున్నాయి. ప్రాథమిక సమాచారం ప్రకారం.. విదేశాల్లో స్తంభింపజేసిన ఇరాన్ ఆస్తులను విడుదల చేసేందుకు అమెరికా అంగీకరించినట్లు సమాచారం. చర్చలను మరో రోజు పొడిగించాలని ఈ సందర్భంగా పాకిస్థాన్ సూచించింది. దీనిపై రెండు దేశాలు స్పందించాల్సి ఉంది. చర్చల అనంతరం రెండు దేశాల ప్రతినిధులు విందులో పాల్గొన్నారు. 'రెండు దేశాల ప్రతినిధులతో ప్రధాని షరీఫ్ విడివిడిగా సమావేశమైన తర్వాత నేరుగా చర్చలు ప్రారంభమయ్యాయి. అమెరికా, ఇరాన్ బృందాలు ఒకే టేబుల్‌పై కూర్చున్నాయి. రెండు దేశాల మధ్య యుద్ధం ప్రారంభమయ్యాక నేరుగా చర్చలు జరగడం ఇదే తొలిసారి' అని పాక్ ప్రధాని కార్యాలయ అధికారి ఒకరు వెల్లడించారు. ఇస్లామాబాద్ చేరుకున్న అమెరికా, ఇరాన్ ప్రతినిధి బృందాలు తొలుత పాక్ ప్రధాని షెహబాజ్, ఆర్మీ చీఫ్ ఆసిం మునీర్‌తో భేటీ అయ్యాయి. ఇరాన్ బృందంలో ఘాలిబఫ్, అరాగ్చీ తదితరులున్నారు. వాన్స్ బృందమూ షరీఫ్‌తో సమావేశమైంది. ఈ బృందంలో అమెరికా ప్రత్యేక దూత స్టీవ్ విట్‌కాఫ్, ట్రంప్ అల్లుడు జేర్డ్ కుష్నర్ ఉన్నారు.

తెలంగాణ నుంచి పన్నుల రూపేనా ఒక రూపాయి కేంద్రానికి వెళితే తిరిగి రాష్ట్రానికి 37 పైసలు మాత్రమే వస్తుందని, తమిళనాడు నుంచి రూపాయి వెళితే తిరిగి ఆ రాష్ట్రానికి 29 పైసలు, కేరళ నుంచి రూపాయి వెళితే తిరిగి ఆ రాష్ట్రానికి 61 పైసలు మాత్రమే వస్తున్నాయని తెలిపారు.



# దక్షిణాది రాష్ట్రాలను బలహీన పరచే కుట్ర

- నియోజకవర్గాల పునర్విభజనలో అంతరం
- 2011 జనాభా లెక్కల ఆధారంగా పునర్విభజన సరికాదు
- 42 శాతం రిజర్వేషన్ బిల్లు కేంద్ర వద్ద పెండింగ్
- బీసీ సబ్ ప్లాన్ అంశంపై ఆలోచన చేస్తాం
- రవీంద్రభారతిలో పూలే ద్విశతాబ్ది జయంతి వేడుకల్లో డిప్యూటీ భట్టి

3లో



కుల సర్వే ఆధారంగా స్థానిక సంస్థల్లో, విద్యా ఉద్యోగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు అసెంబ్లీలో ఏకగ్రీవంగా తీర్మానం చేసి బిల్లును గవర్నర్ కు పంపాం, ఆయన కేంద్ర ప్రభుత్వానికి పంపగా అక్కడ బిల్లు పెండింగ్ లో ఉందని తెలిపారు. మహాత్మ పూలే ఆలోచనలను ఏ చిన్న అవకాశం దక్కిన, ప్రతి సందర్భంలో పూర్తిస్థాయిలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు.





# ఎప్పుడు ఎన్నికలొచ్చనా.. అవి కెసిఆర్ ఎన్నికలే

- కెసిఆర్ అధికారంలోకి వచ్చేలా ఫలితాలు
- అనేక హామీలతో డబ్బా కొట్టిన రేవంత్
- నిరుద్యోగులను మోసం చేసిన ప్రభుత్వం
- ఇబ్రహీంపట్నం కార్యకర్తల భేటీలో కెటిఆర్

ఏ యువకుడినైనా అడగండి రెండు లక్షల ఉద్యోగాలని ఊరించి పెద్ద పెద్ద మాటలు చెప్పి చివరకు మోసం చేసి గద్దెనెక్కి.. ఇంతవరకు రెండున్నర సంవత్సరాల్లో 11 వేల ఉద్యోగాలు కూడా ఇవ్వలేదు. మహిళలకు స్కూటీలు, తులం బంగారం అన్నడు.. నెలకు రూ.2500 ఇస్తా అన్నడు.. అత్తకు రూ.4 వేలు, కోడలుకు రెండున్నర వేలు నోటికి ఎంతొస్తే అంత మాటలిచ్చి మహిళలను మోసం చేసిండు.

2లో

# బెంగాల్లో తృణమూల్‌కు ఓటమి భయం



అందుకు బిజెపిపై దాడులకు తెగిస్తున్నారు

బెంగాల్ ప్రచార సభలో ప్రధాని మోడీ

కోల్‌కతా: పశ్చిమ బెంగాల్‌లో భారతీయ జనతా పార్టీకి పెరుగుతున్న ప్రజా మద్దతును చూసి తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) భయాందోళనలో ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. శనివారం రాష్ట్రంలో జరిగిన ఒక బహిరంగ సభలో పాల్గొన్న మోదీ, ప్రస్తుత అధికార పార్టీ తీరుపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో బీజేపీకి లభిస్తున్న ఆదరణను చూసి మమతా బెనర్జీ నేతృత్వంలోని ప్రభుత్వం భయాందోళనలకు గురవుతోందని ప్రధాని పేర్కొన్నారు. ఓటమి భయంతోనే టీఎంసీ నేతలు అరాచకాలకు పాల్పడుతున్నారని ఆయన విమర్శించారు. బీజేపీ అధికారంలోకి వస్తే మహిళలకు భద్రత కల్పిస్తామని, రాజకీయ హింసలో పాల్గొన్న వారిపై చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. పూర్వ బర్ధమాన్‌లో జరిగిన ఎన్నికల ర్యాలీలో ప్రధాని మాట్లాడుతూ.. 'పశ్చిమ బెంగాల్ నుంచి చొరబాటుదారులందరినీ తరిమేస్తాం. అలాంటి వారికి మద్దతునిచ్చి, వారు ఇక్కడ స్థిరపడటానికి సహాయపడిన వారిపై కూడా చర్యలు తీసుకుంటాం. అమాయక ప్రజలపై, రాజకీయ ప్రత్యర్థులపై దాడులకు పాల్పడిన వారిని చట్టం ముందు నిలబెడతాం. అవినీతి, శాంతిభద్రతలపై శ్వేతపత్రాన్ని విడుదల చేస్తాం. ప్రతి టీఎంసీ గూండా, సిండికేట్, అవినీతిపరుడైన ఎమ్మెల్యే లేదా మంత్రిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటాం. రాజకీయ హింసపై విచారణ జరిపేందుకు, విశ్రాంత సుప్రీంకోర్టు న్యాయమూర్తి నేతృత్వంలో ఒక విచారణ కమిషన్‌ను ఏర్పాటు చేస్తాం.



ఎన్నో ఏళ్ల కల నెరవేరబోతోంది

2లో



లాయర్ ఫిర్యాదుకు ప్రతిగా మంగ్లీ కేసు

2లో



20న మోతెలో భారీ బహిరంగ సభ

2లో



చర్చలు విఫలమైతే ఇరాన్‌పై మరిన్ని దాడులు

2లో

# నేడు ఇంటర్ ఫలితాలు విడుదల

## అధికారికంగా ప్రకటించిన బోర్డు

హైదరాబాద్: తెలంగాణ ఇంటర్ పరీక్ష ఫలితాల విడుదలకు రంగం సిద్ధమైంది. ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరాల ఫలితాలను ఆదివారం విడుదల చేయనున్నట్లు ఇంటర్ బోర్డు అధికారికంగా ప్రకటించింది. ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఈ ఫలితాలు విడుదల కానున్నాయి. ఈ ఏడాది ఫిబ్రవరి 25 నుంచి మార్చి 18 వరకు ఇంటర్ పరీక్షలు జరగ్గా.. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు తొమ్మిదిన్నర లక్షల మందికి పైగా విద్యార్థులు హాజరయ్యారు. వెబ్‌సైట్‌లలో విద్యార్థులు తమ రోల్ నంబర్ ఎంటర్ చేయడం ద్వారా ఒక్క క్లిక్‌తోనే రిజల్ట్స్‌ని పొందొచ్చు. మరోవైపు, ఇంటర్ విద్యార్థులు తమ రిజల్ట్స్‌ని నేరుగా తమ వాట్సప్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకొనే సదుపాయాన్ని కూడా రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తోంది. ఈ ఫలితాల కోసం మీ సేవా కేంద్రాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా.. వాట్సప్‌లోనే పొందేలా ఏర్పాటు చేసింది. స్మార్ట్ ఫోన్‌లలో 80969 58096 నంబర్‌ను సేవ్ చేసుకొని 'హాయ్ అని టైప్ చేయడం ద్వారా ఫలితాలు చెక్ చేసుకోవచ్చు.






2లో

పంటకొనుగోళ్లలో తీవ్ర నిర్లక్ష్యం

సిద్దిపేట యార్డులో రైతుల ఆందోళన

సందర్శించిన ఎమ్మెల్యే హరీష్ రావు

# క్లీన్ పాలిటిక్స్..పాజిటివ్ ఓటింగ్

కార్యకర్తల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకున్నారు. రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలను... ప్రత్యర్థి పార్టీ దుర్మార్గాలను సామాన్య కార్యకర్తలైనా మెరుగ్గా విశ్లేషించేలా అవగాహన పెంచుకోవాలని నేతలకు ముఖ్యమంత్రి దిశానిర్దేశర చేశారు. జగన్ మావిగన్ విమర్శలకు అమరావతి అభివృద్ధే సరైన సమాధానం ఇస్తుంది. పిచ్చిపట్టినట్లు చేసే మావిగన్ ప్రకటనలకు ప్రజలే సమాధానం చెబుతారు. అభివృద్ధి అనేది ఒకచోట ఆగేది కాదు. హైదరాబాద్‌కు ఓఆర్ఆర్, ఎయిర్‌పోర్టు, ఐటీ రంగం ఆదాయాన్ని పెంచాయి. సైబరాబాద్ వల్ల హైదరాబాద్ అభివృద్ధి చెందుతూనే ఉంది. అమరావతి కూడా ఇదే తరహాలో అభివృద్ధి చెందుతుందని సీఎం స్పష్టం చేశారు. పార్టీ కార్యకర్తల ఆర్థిక బలోపేతానికి ఇ3 కార్యక్రమం అమలు చేస్తామని ప్రకటించారు. 'క్లీన్ అండ్ గ్రీన్



చేపట్టాం... క్లీన్ ఎనర్జీని ఎంకరేజ్ చేస్తున్నాం... క్లీన్ పాలిటిక్స్ కూడా చేస్తున్నాం. క్లీన్ పాలిటిక్స్‌కు కేరాఫ్ అడ్రస్‌గా టీడీపీని నిలిపేలా కార్యకర్తలు పని చేయాలి. పాజిటివ్ పాలిటిక్స్ చేయాలని... పాజిటివ్ ఓట్లు పెంచుకోవాలి... గతానికంటే టీడీపీ ఓట్ బ్యాంక్ పెరగాలి' అని సీఎం చంద్రబాబు సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలతో పాటు.. ప్రభుత్వం పడుతున్న కష్టాన్ని కూడా ప్రజలకు అర్థమయ్యేలా చెప్పాలని నేతలకు తెలియజేశారు. పార్టీ నేతలు, కార్యకర్తల కోసం ఇ3 ప్రోగ్రాం తీసుకొస్తామని చెప్పారు. నీతి, నిజాయితీలతో కార్యకర్తలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు 'ఎథికల్ ఎకనమిక్ ఎంపవర్మెంట్' కార్యక్రమం చేపడతామన్నారు. 'నా కుటుంబం కోసం ఏ విధంగా ఆలోచన చేశానో... టీడీపీ కుటుంబం కోసం అదే విధంగా ఆలోచన చేస్తున్నా' అని సీఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

# ఎప్పుడు ఎన్నికలొచ్చినా..అవి కెసిఆర్ ఎన్నికలే

హైదరాబాద్: ఈ అరాచక పాలనను అంతమొందించాలంటే కొత్తతరం నాయకత్వం రావాల్సిన అవసరం ఉందని,. రాబోయే రోజుల్లో ఎన్నికలు ఎప్పుడొచ్చినా అవి కేసీఆర్ ఎన్నికలుగానే ఉంటాయి.. అసెంబ్లీ ఎన్నికలు కాదు. కేసీఆర్ ఎన్నికలే ఈ రాష్ట్రంలో జరుగుతాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ.. కేసీఆర్ తిరిగి అధికారంలోకి వచ్చే ఎన్నికలే జరుగుతయని నాకు విశ్వాసం ఉందన్నారు. ఇది నా ఆలోచన కాదు.. రాష్ట్రంలో ఎవరినైనా అన్నా ఎట్లున్నది పరిస్థితి అని అడగండి. రైతన్నల బాధలు వర్ణనాతీతంగా ఉన్నాయి. నేను జగిత్యాలకు పోతే అక్కడ ఓ రైతు సోదరుడు కలిసిండు. అన్న ఎట్లున్నది పరిస్థితి అని అడిగిన. ఆ ఏముంది సార్ మూడు సార్లు రైతు బంధు ఎగ్గొట్టిండు. రూ.27 వేల కోట్లు మిగిలినయి. అందులో నుంచి 20 వేల కోట్లు ఇచ్చి రుణమాఫీ చేసినా అని డబ్బా కొట్టుకుం టున్నడు. మా పైసలు మాకే ఇచ్చి మిాదికెల్లి బాకీ ఉన్నడు.. కానీ బయటకు మాత్రం రైతు బంధు ఎగ్గొట్టిన అని చెప్పడు. రుణమాఫీ చేసినా అని చెప్పి.. అది కూడా ఊరిలో చారానా మందికి చేసిండు. బారానా మందికి కాలేదు. అగో గట్లుంది పాలనా అని ఒకే ఒక్కమాటలో రైతన్న చెబుతున్నడని అంటూ ఎద్దేవా చేశారు. ఏ యువకుడినైనా అడగండి రెండు లక్షల ఉద్యోగాలని ఊరించి పెద్ద పెద్ద మాటలు చెప్పి చివరకు మోసం చేసి గద్దెనెక్కి..



ఇంతవరకు రెండున్నర సంవత్సరాల్లో 11 వేల ఉద్యోగాలు కూడా ఇవ్వలేదు. మహిళలకు స్కూటీలు, తులం బంగారం అన్నడు.. నెలకు రూ.2500 ఇస్తా అన్నడు.. అత్తకు రూ.4 వేలు, కోడలుకు రెండున్నర వేలు నోటికి ఎంతొస్తే అంత మాటలిచ్చి మహిళలను మోసం చేసిండు. కేసీఆర్ రాకముందు 200 పెన్షన్ వచ్చేది. కేసీఆర్ దాన్ని రూ.2 వేలు చేసిండు. నవంబర్‌లో అయితే రూ.2వేలు, డిసెంబర్‌లో అయితే 4 వేలు అని చెప్పిండు. ముసలోళ్లను కూడా మోసం చేసిండు. రెండు నెలలు ఇప్పటికీ పెన్షన్ ఎగ్గొట్టిండు. 28 నెలల్లో సాధించింది ఏమైనా ఉందంటే ఒకే ఒక్కటి ఢిల్లీకి పోవుడు. వచ్చుడు.. ఎక్కే విమానం.. పోయే విమానం తప్ప ఈ రాష్ట్రంలో చేసింది మాత్రం ఏమీ లేదన్నాడు. మీా ఎమ్మెల్యే గురించైతే నేను చెప్పే అవసరమే లేదు. ఆయన ఎట్లాంటోడో ఏమేం వసూళ్లు చేస్తడో నాకంటే బాగా మీాకే తెలుసు. ఆఖరికి అరటి పండ్ల బండ్లను కూడా విడిచిపెట్టడట అని కేటీఆర్ ఎద్దేవా చేశారు. గట్లాంటోడి గురించి నేను మాట్లాడ కని.. ఒకటి మాత్రం పక్కా. మంచి రెడ్డి లాంటి మంచి నాయకుడిని కోల్పోవడం వల్ల ఆయనకేం నష్టం కాలేదు. ఆయన బాగానే ఉన్నడు..

కానీ నష్టపోయింది ఇబ్రహీం పట్నం ప్రజలు అని గుర్తు చేస్తున్నా. మంచి నాయకుడు కేసీఆర్‌ను కోల్పోయినం. ఇబ్రహీంపట్నంలో మంచి రెడ్డి కిషన్ రెడ్డి లాంటి మంచి నాయకుడిని పోగొట్టుకున్నం. అందుకే ఈ ప్రభుత్వం చేస్తున్న అరాచకలు నా కంటే బాగా మీాకే తెలుసనన్నారు కేటీఆర్. కేసీఆర్ నాయకత్వంలో 14 వేల ఎకరాలు సేకరించి గ్రీన్ ఫార్మా సిటీ పెట్టాలని పట్టుబట్టామని అన్నారు. స్టేట్ ఆఫ్ ది ఆర్ట్.. అంటే ప్రపంచంలోనే అత్యున్నతమైన ప్రమాణాలతో స్థానికంగా కాలుష్యమనేది లేకుండా అక్కడే బాగా చేయాలనే ఉద్దేశంతో దాదాపు 7 సంవత్సరాలు కిషన్ రెడ్డి, సబితక్క, నేను కష్టపడి చాలా మందిని ఒప్పించి మెప్పించి కొంత ఇబ్బంది పెట్టి కూడా రైతులకు మొక్కాలే.. తడ్లాండి 14 వేల ఎకరాలు సేకరించినమని చెప్పుకొచ్చారు. అయితే ఇప్పుడేం జరుగుతున్నదో చూస్తున్నామని అన్నారు.

# జువ్వలదిన్నె హార్బర్‌పై పుకార్లు

నెల్లూరు:జువ్వలదిన్నె హార్బర్‌పై పుకార్లు, అసత్య ప్రచారాలు నమ్మొద్దని.. హార్బర్‌ని ప్రైవేటు పరం చేసే ప్రసక్తేలేదని మాజీ మంత్రి, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి స్పష్టం చేశారు. కృష్ణపట్నం పోర్టుకి సీఎం చంద్రబాబు శంకుస్థాపన చేశారని ప్రస్తావించారు. దివంగత మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో 2008లో కృష్ణపట్నం నుంచి వాడరేవు వరకు ఎలాంటి పోర్టులు రాకూడదని జీవో ఎంఎస్ నంబర్- 40 ఇచ్చారని గుర్తుచేశారు. శనివారం



నెల్లూరులో సోమిరెడ్డి పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కృష్ణపట్నం పోర్టుపై పెత్తనం కోసం తండ్రిని అడ్డం పెట్టుకుని వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జీవో తెప్పించారని సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఆగ్రహించారు. పోర్టులు, హార్బర్లు, చివరకు జెట్టీలు రాకుండా చేశారని ధ్వజమెత్తారు. టీడీపీ హయాంలోనే రామాయపట్నం పోర్టు, జువ్వలదిన్నె హార్బర్‌లు వచ్చాయని తెలిపారు. మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు సహకారంతో హార్బర్ తెచ్చామని చెప్పారు. దక్షిణ భారతదేశంలో ఎక్కడా లేనివిధంగా 900 మీటర్ల జెట్టీతో హార్బర్ తెచ్చామన్నారు. బ్లూ రివల్యూషన్ కింద కేంద్ర ప్రభుత్వం రూ.130కోట్లు, టీడీపీ ప్రభుత్వం రూ.150కోట్లు నిధులతో జువ్వలదిన్నె హార్బర్‌ని తాము తీసుకువచ్చామని తెలిపారు. జగన్ ఈ నెల 15వ తేదీన జువ్వలదిన్నెకి వస్తానంటున్నారని.. ఏమి చెప్పేందుకు జగన్ వస్తున్నారని ప్రశ్నించారు. పోర్టులు, హార్బర్‌లు, జెట్టీలు రాకుండా జీవో తెప్పించానని చెబుతావా? ఐదేళ్లపాటు జువ్వలదిన్నె హార్బర్ పూర్తి చేయలేకపోయామని చెబుతావా? అని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఎద్దేవా చేశారు. వైఎస్‌ని అడ్డుపెట్టుకుని జగన్ అడ్డగోలు జీవోలు తెచ్చారని మండిపడ్డారు. జగన్ ముఖ్యమంత్రిగా పనిచేశావని... నోటికొచ్చినట్లుగా మాట్లాడవద్దని హితవు పలికారు. రూ.288కోట్ల నిధులు తాము తెస్తే... జగన్ హయాంలో నిర్మించడానికి ఐదేళ్లు పట్టిందని ప్రస్తావించారు. దక్షిణ భారతదేశంలోనే అతిపెద్ద మల్టీపర్పస్ జువ్వలదిన్నె హార్బర్‌ని మూడు నెలల్లో మత్స్యకారులకు అందజేస్తామని స్పష్టం చేశారు. జువ్వలదిన్నె హార్బర్‌కి 123 ఎకరాల భూమి ఉందని.. 200 బోట్లు వచ్చి నిలిచే అవకాశం ఉందని వెల్లడించారు. జగన్ ఏ రోజైనా ఢిల్లీకి వెళ్లి, ఒక్క ప్రజా ప్రయోజనకర జీవో తీసుకువచ్చావా..? అని ప్రశ్నించారు. సాగర్ డిఫెన్స్ పరిశ్రమతో మత్స్యకారులకు అత్యాధునిక టెక్నాలజీ, ఉపాధి అందుతాయని
సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పేర్కొన్నారు.

# పంటకొనుగోళ్లలో తీవ్ర నిర్లక్ష్యం

సిద్దిపేట:పంట కొనుగోలు చేయకుండా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని మాజీ మంత్రి, సిద్దిపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వ అలసత్వంతో రైతులు ఇబ్బంది పడుతున్నారని ఆగ్రహించారు. శనివారం సిద్దిపేట వ్యవసాయ మార్కెట్ యార్డ్‌ని హరీశ్‌రావు సందర్శించారు. పొద్దు తిరుగుడు, మొక్కజొన్న ధాన్యాన్ని నాలుగు రోజుల నుంచి కొనుగోలు చేయడం లేదని హరీశ్‌రావుకి రైతులు విన్నవించారు. అన్నదాతల సమస్యలు విని అధికారులతో ఫోన్‌లో మాట్లాడి వెంటనే సమస్య పరిష్కరించాలని ఆదేశించారు. పూలే జయంతీ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. రైతుల పట్ల కాంగ్రెస్ సర్కార్ చిన్నచూపు చూపుతోందని ధ్వజమెత్తారు. నారాయణఖేడ్, ఆదిలాబాద్, నిజామాబాద్ కేంద్రాల్లో మొక్కజొన్న కొనుగోలు సెంటర్‌లను ఎందుకు ప్రారంభించలేదని ప్రశ్నించారు.



వెంటనే కొనుగోలు సెంటర్‌లు ప్రారంభించి మద్దతు ధర ఇవ్వాలని డిమాండ్ చేశారు. మార్కెట్ యార్డ్‌లను అధికారులు సందర్శించాలని అన్నారు. చాలా చోట్ల కొనుగోలు సెంటర్‌లు ప్రారంభించకపోవడంతో తక్కువ ధరకు అమ్ముకుని రైతులు నష్టపోతున్నారని చెప్పారు. సీఎం రేవంత్‌రెడ్డి పంట మార్పిడి చేయమని చెబుతున్నారు.. కానీ రైతులు పంట మార్పిడి చేస్తే వాటిని కొనే దిక్కు లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ఇబ్బంది పెడుతోందని ÷ర్ అయ్యారు. పలు జిల్లాల్లో వడగళ్ల వర్షాల వల్ల పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రైతులకు సమయానికి రైతు బంధు ఇవ్వాలని కోరారు. బీసీలను రేవంత్‌రెడ్డి ప్రభుత్వం దగా చేసిందని దుయ్యబట్టారు. బీసీ
డిక్లరేషన్ పేరుతో రేవంత్‌రెడ్డి బీసీలను మోసం చేశారని ఆగ్రహించారు. కేసీఆర్ హయాంలో అన్ని కుల వృత్తులను ప్రోత్సహించామని చెప్పుకొచ్చారు. బీసీ విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేయాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

# చర్చలు విఫలమైతే ఇరాన్‌పై మరిన్ని దాడులు

## మరోమారు హెచ్చరించిన ట్రంప్

న్యూయార్క్: ఇరాన్, అమెరికా దేశాల మధ్య రెండు వారాల కాల్పుల విరమణ ఒప్పందం కొనసాగుతున్న వేళ శనివారం పాకిస్థాన్‌లో రెండు దేశాల మధ్య చర్చలకు దిగారు. అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, అమెరికా ప్రత్యేక ప్రతినిధులు స్టీవ్ విట్కాఫ్, జేరెడ్ కుష్నర్‌లు ఇప్పటికే పాకిస్థాన్ చేరుకున్నారు. ఇరాన్ ప్రతినిధులు కూడా ఇస్లామాబాద్ వచ్చేశారు. ఈ చర్చలు ఎలాంటి ఫలితాలను ఇస్తాయన్న దానిపై



యావత్ ప్రపంచం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తోంది. ఇరాన్‌తో అమెరికా చర్చలు జరపనున్న వేళ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోమారు ఇరాన్‌కు సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. అంతర్జాతీయ జలమార్గాలను బ్లాక్ చేయడం తప్ప.. ఇరాన్ దగ్గర మరో అస్త్రం లేదని అన్నారు. హోర్ముజ్ జలసంధిని తెరవాలన్నది తమ డిమాండ్ అని తేల్చి చెప్పారు. చర్చలు విఫలమైతే ఇరాన్‌పై మరిన్ని దాడులు చేస్తామని అన్నారు. అత్యుత్తమ ఆయుధాలతో సైన్యం ఇరాన్‌పై దాడి చేయడానికి సిద్ధంగా ఉందని తెలిపారు. ఇరాన్ బలగాలు సైనికంగా ఓడిపోయాయని అన్నారు. ఇరాన్ దగ్గర అణ్వాయుధాలు ఉండకూడదని స్పష్టం చేశారు. ర్చల ఫలితంతో సంబంధం లేకుండా.. హోర్ముజ్ జలసంధి దానంతట అదే తెరుచుకుంటుందని, త్వరలోనే హోర్ముజ్ జలసంధి తెరుచుకునేలా చేస్తామని అన్నారు. కాగా, ఇరాన్‌తో చర్చల నేపథ్యంలో ట్రంప్ తన సొంత సోషల్ మీడియాప్లాట్ ఫామ్ ది ట్రూత్‌లో ఇరాన్‌పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ వరుస పోస్టులు పెడుతున్నారు. శుక్రవారం పెట్టిన ఓ పోస్టులో.. 'ఇరాన్ యుద్ధం చేసే దానికంటే.. ఫేక్ న్యూస్ మీడియాను, పబ్లిక్ రిలేషన్స్‌ను హ్యాండిల్ చేయటంలో అద్భుతమైన ప్రతిభ కనబరుస్తోంది' అంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు.

# వర్ణవివక్షకు వ్యతిరకంగా పోరాడిన మహానుభావుడు

**పూలే జయంతి సందర్భంగా కెసిఆర్ ఘన నివాళి**

హైదరాబాద్: వర్ణ వివక్షకు వ్యతిరేకంగా తన జీవితకాలం పోరాడిన భారతదేశ సామాజిక విప్లవకారుడు, సమ సమాజ స్థాపన మార్గదర్శి, మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఆయన జాతికి చేసిన సేవలను బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్మరించుకున్నారు. భారత సమాజంలో వర్ణ, కుల లింగ వివక్షతను రూపుమాపి, సామాజిక న్యాయం దక్కాలని పోరాడిన దార్శనికుడు మహాత్మా పూలే అని కొనియాడారు. సబ్బండ వర్ణాలు సామాజిక ఆర్థిక రంగాల్లో ముందడుగు వేయాలంటే విద్య ద్వారా మాత్రమే సాధ్యమవుతుందని చెప్పిన జ్యోతిరావు పూలే ఆశయాలు ఎల్లకాలం ఆచరణీయమైనవని కేసీఆర్ తెలిపారు. తన భార్య సావిత్రి బాయి పూలేకు చదువు నేర్పించి మరీ, చదువు నిరాకరించబడిన భారత మహిళకు విద్య నేర్పాలనే ధృఢ సంకల్పాన్ని అనేక కష్ట నష్టాల నడుమ అమలు చేసిన, మహిళాభ్యుదయ మార్గదర్శి మహాత్మా పూలే అని కొనియాడారు. పూలే ఆశయాలను నిజం చేస్తూ, తన పదేండ్ల ప్రగతి పాలనలో, నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం సబ్బండ కులాల అభ్యున్నతి కోసం అమలు చేసి ఫలితాలను సాధించిన పలు రకాల పథకాలను కార్యాచరణను కేసీఆర్ గుర్తు చేసుకున్నారు. సాగునీరు, విద్యుత్, రైతుబంధు, రైతు బీమా వంటి పథకాలు అమలు చేసి వ్యవసాయ రంగాన్ని పటిష్టపరిచామని తెలిపారు. పలు వృత్తికులాలను ప్రోత్సహిస్తూ గొర్రెల పెంపకం, చేపల పంపిణీ, నేతన్నకు చేయూత వంటి పథకాలను అమలు చేయడం ద్వారా నూటికి తొంభైశాతంగా ఉన్న దళిత బహుజన కులాలు ఆర్థికంగా నిలదొక్కుకున్నాయని తెలిపారు. తద్వారా, తెలంగాణ గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పునరుజ్జీవనం జరిగిందని అన్నారు. ఆసరా ఫించన్లు, బీసీ బంధు వంటి బహుజన సంక్షేమ పథకాల అమలు ద్వారా, వెనకబడి ఉన్న సబ్బండ కులాలను ఆర్థికంగా అభివృద్ధి చేసామన్నారు. బీసీ కులాల విద్యకోసం ప్రత్యేక రెసిడెన్షియల్ విద్యాసంస్థలను ఏర్పాటు చేసి వారికి అంతర్జాతీయ స్థాయి విద్యనందించినామని కేసీఆర్ తెలిపారు. బీసీ బిడ్డల భవిష్యత్తు తరాల ప్రయోజనాలను నెరవేర్చేందుకు రాష్ట్ర రాజధాని నగరం హైద్రాబాద్ లో ఆత్మగౌరవ భవన నిర్మాణాల కోసం, అత్యంత విలువైన స్థలాలను, నిర్మాణ నిధులను,బీసీ కుల సంఘాలకు కేటాయించినామని తెలిపారు. బీసీ కులాల ఆత్మగౌరవాన్ని నిలబెట్టేందుకు పూలే ఆశయాలకు అనుగుణంగా తాము గత ప్రభుత్వంలో అమలులోకి తెచ్చిన ప్రగతి కార్యాచరణను చిత్తశుద్ధితో కొనసాగించాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు. తద్వారా మాత్రమే మహాత్మాపూలేకు మనం ఘన నివాళి అర్పించిన వారమవుతామని కేసీఆర్ స్పష్టం చేశారు.

# ఎన్నో ఏళ్ల కల నెరవేరబోతోంది

హైదరాబాద్:పార్లమెంట్‌లో నారీ శక్తి వందనం బిల్లును ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈనెల 16వ తేదీన ప్రవేశ పెట్టనున్నారని బీజేపీ మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ వ్యాఖ్యానించారు. ఎన్నో ఏళ్లుగా ఈ బిల్లు కోసం మహిళలు ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు. ఈ బిల్లు అమలైతే మహిళలకు 33 శాతం రిజర్వేషన్ దక్కుతుందని చెప్పుకొచ్చారు. వచ్చే ఎన్నికల్లో 33 శాతం రిజర్వేషన్ల కోసం పార్లమెంట్‌లో ప్రత్యేక సమావేశాలు పెట్టారని.. ఈనెల 16, 17, 18 తేదీల్లో సెషన్ జరగనుందని వెల్లడించారు. శనివారం హైదరాబాద్‌లోని బీజేపీ ప్రధాన కార్యాలయంలో ఎంపీ డీకే అరుణ మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్‌తో సహా అనేక పార్టీలు మహిళా బిల్లును వ్యతిరేకించాయని తెలిపారు. గతంలో చాలామంది ఈ బిల్లు తేవాలని చూశారు.. తప్ప ఎవరి వల్ల అది సాధ్యమవ్వలేదని.. కానీ మోదీ ఈ బిల్లును సుసాధ్యం చేయనున్నారని అన్నారు. చట్టం చేయడమే కాదని.. అమలు చేయడంపైనా కసరత్తు జరుగుతోందని చెప్పారు. పార్టీకలతీతంగా ఈ బిల్లుకు మద్దతు పలకాలని సూచించారు. మహిళలు రాజకీయాల్లోకి రావాల్సిన అవసరం ఉందని ఎంపీ డీకే అరుణ ఆకాంక్షించారు. ఒకప్పుడు వంటింటికే పరిమితమైన మహిళ.. ఇప్పుడు అన్ని రంగాల్లో రాణిస్తోందని ఉద్ఘాటించారు. చట్టసభల్లో కూడా మహిళలు ఉంటే ఆయా ప్రాంతాలు, రాష్ట్రాల్లో వారికి ఇచ్చిన బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహిస్తారని తెలిపారు. ఆర్థిక, విద్య, ఉపాధి వంటి అన్ని రంగాల్లో తమ మార్క్ చూపిస్తారని వివరించారు. భారత ఖ్యాతిని ప్రపంచ స్థాయికి తీసుకెళ్తారన్నారు. ఈ బిల్లును అడ్డుకోవాలనే ఆలోచనను మార్చుకోవాలని చెప్పారు. మహిళలకు గౌరవాన్ని పెంచాలని సూచించారు. వికసిత్ భారత్ 2047 లక్ష్యానికి ఎంతో సమయం లేదని.. కానీ మహిళా శక్తికి రాజకీయ శక్తి తోడైతే వికసిత్ భారత్ లక్ష్యానికి సులువుగా చేరుకోవచ్చని వివరించారు. ఈ బిల్లుకు ఆమోదం తెలిపితే క్రెడిట్ బీజేపీకి ఎక్కడ పోతుందోనని ఆలోచించకుండా పార్టీలకతీతంగా మద్దతు తెలపాలని అన్నారు. మహిళలను తక్కువ అంచనా వేస్తున్నారనే అపవాదును దేశానికి తీసుకురావద్దని ఎంపీ డీకే అరుణ పేర్కొన్నారు. 2029 ఎన్నికల్లో 33 శాతం రిజర్వేషన్లు అమలయ్యేలా చూడాలని ఎంపీ డీకే అరుణ కోరారు. ఇది ఒక చట్టం కాదని.. కోట్లాది మంది మహిళల ఆశ, ఆశయమని ఉద్ఘాటించారు. చట్టానికి ఆమోదం తెలిపితే కొత్త శకానికి నాంది పలకనుందని వ్యాఖ్యానించారు. తెలంగాణ నుంచి పార్లమెంట్‌లో ప్రస్తుతం ఇద్దరు మహిళలమే ప్రాతినిధ్యం వహిస్తున్నామని వివరించారు. ఈ బిల్లు అమలైతే స్థానాలు పెరుగుతాయని చెప్పుకొచ్చారు. డీ లిమిటేషన్ కూడా పూర్తయితే తెలంగాణ నుంచి 9 మంది మహిళలు పార్లమెంట్‌లో అడుగు పెడతారని తెలిపారు. తెలంగాణలో మొత్తం అసెంబ్లీ స్థానాలు 180 వరకు పెరుగుతాయని.. అంటే 60 మంది మహిళలు అసెంబ్లీలో ఉంటారని ప్రస్తావించారు.ఎస్సీ, ఎస్టీలకు కూడా మంచి అవకాశాలు రానున్నాయని వివరించారు. ఇది తాత్కాలికం కాదని.. మూడు టర్మ్‌ల వరకు ఈ రిజర్వేషన్లు కొనసాగుతాయని వెల్లడించారు.?

# లాయర్ ఫిర్యాదుకు ప్రతిగా మంగ్లీ కేసు

హైదరాబాద్:ప్రముఖ సింగర్ మంగ్లీ తనను సుభా సియపోగు అనే న్యాయవాది వేధిస్తున్నానంటూ నార్సింగి పోలీసులను ఆశ్రయించారు. తనపై తప్పుడు ఆరోపణలు చేస్తూ, అప్రతిష్ఠ పాలు చేస్తానని బెదిరిస్తున్నారని ఆమె ఫిర్యాదులో పేర్కొన్నారు. మంగ్లీ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. తాను రూ.150 కోట్ల మోసానికి పాల్పడ్డానంటూ సుభా సింగబోష్ తప్పుడు ప్రచారం చేస్తున్నారని మంగ్లీ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ఆరోపణల్లో ఎలాంటి నిజం లేదని ఆమె స్పష్టం చేశారు. మార్చి 21న సుభా సియపోగు పేరుతో ఒక వ్యక్తి తనను పరిచయం చేసుకున్నాడని,
అప్పటి నుంచి అమర్యాదగా, బెదిరించే ధోరణిలో మాట్లాడుతున్నాడని ఫిర్యాదులో వివరించారు. తనను కలవాలని సదరు వ్యక్తి తీవ్ర ఒత్తిడి చేశాడని, అందుకు నిరాకరించడంతో సోషల్ మీడియాలో, బయట అప్రతిష్ఠ పాలు చేస్తానని బెదిరించినట్లు మంగ్లీ ఆరోపించారు. తనకు ఎలాంటి సంబంధం లేని కరెన్సీ నోట్లు ఉన్న వీడియోలను చూపించి, మరో వ్యక్తితో కలిసి తనపై అవమానకర వ్యాఖ్యలు చేస్తూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆమె పేర్కొన్నారు. ఈ పరిణామాల వల్ల తన కుటుంబ సభ్యులు తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నారని, తన వ్యక్తిగత ప్రతిష్ట దెబ్బతింటోందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. మంగ్లీ ఇచ్చిన ఫిర్యాదును స్వీకరించిన నార్సింగి పోలీసులు, నిందితుడు సుభా సింగబోష్‌పై బిఎన్ఎస్ సెక్షన్లు 79, 351(3) కింద కేసు నమోదు చేశారు. అయితే ఇప్పటికే మంగ్లీపై పంజగుట్ట స్టేషన్‌లో న్యాయవాది కేసు నమోదు చేశారు. దీంతో పరస్పరం కేసులు నమోదు అయ్యాయి.

# 20న మోతెలో భారీ బహిరంగ సభ

## సభాస్థలిని పరిశీలించిన బిఆర్ఎస్ నేతలు

జగిత్యాల: జగిత్యాల జిల్లా మోతెలో ఈ నెల 20వ తేదీన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ భారీ బహిరంగ సభ జరగనుంది. ఈ సందర్భంగా సభాస్థలిని పార్టీ జిల్లా అధ్యక్షుడు విద్యాసాగర్‌రావు,
ఎమ్మెల్యే కల్వంకుట్ల సంజయ్, మాజీ మంత్రులు కొప్పుల ఈశ్వర్, జీవన్ రెడ్డి, మాజీ జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత, తుల ఉమ పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యాసాగర్‌రావు మాట్లాడుతూ.. ఈ నెల 20న మోతెలో కేసీఆర్ భారీ బహిరంగ సభ ఉండబోతుందని తెలిపారు. లక్షకు పైగా జనాభాకు అనుగుణంగా సభాస్థలిని ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ.. ప్రజాభీష్టం మేరకే జీవన్ రెడ్డి బీఆర్ఎస్‌లో చేరారని తెలిపారు. కాంగ్రెస్ పాలనలో రెండున్నరేళ్లలో తెలంగాణ అస్తవ్యస్తమైందని విమర్శించారు. కేసీఆర్ పాలన రావాలని ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. జీవన్ రెడ్డి ఏనాడూ అధికారం కోసం పాకులాడలేదని కల్వకుంట్ల సంజయ్ అన్నారు. బీఆర్ఎస్ చేసిన అభివృద్ధిని గుర్తించిన ఆయన బీఆర్ఎస్‌లో చేరారని తెలిపారు. స్థానిక ప్రజలు, కార్యకర్తల అభిప్రాయంతోనే బీఆర్ఎస్‌లోకి జీవన్ రెడ్డి వచ్చారని పేర్కొన్నారు. జీవన్ రెడ్డి మార్గదర్శనం, సూచనలతో ముందుకెళ్తామని స్పష్టం చేశారు.

# న్యాయవ్యవస్థపై ప్రజలకు నమ్మకం పెరిగింది

విశాఖపట్నం:చట్టాలు, న్యాయవ్యవస్థపై ప్రజలకు నమ్మకం పెరిగిందని ఆంధ్రప్రదేశ్ హోంమంత్రి వంగలపూడి అనిత వ్యాఖ్యానించారు. పబ్లిక్ ప్రాసిక్యూషన్ అంటే ఒక గౌరవమని ఉద్ఘాటించారు. పోక్సో కేసుల్లో బెయిల్ రాకుండానే శిక్ష పడుతుందని స్పష్టం చేశారు. పోలీసు వ్యవస్థ, న్యాయ వ్యవస్థ సమన్వయంతో పని చేస్తే ప్రజలకు న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. శనివారం విశాఖపట్నంలో ఆంధ్రప్రదేశ్ ప్రాసిక్యూషన్ విభాగం ఆధ్వర్యంలో మానవ అక్రమ రవాణా, బానిస కార్మిక వ్యవస్థ (రద్దు) చట్టం, 1976పై ఒక రోజు వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ వర్క్‌షాప్‌కు ముఖ్యఅతిథిగా హోంమంత్రి అనిత, డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్స్ రామకోటేశ్వరరావు, 200 మంది ప్రాసిక్యూషన్ అధికారులు పాల్గొన్నారు.
వివిధ కేసుల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పబ్లిక్ ప్రాసిక్యూటర్స్‌ను సత్కరించారు. అవార్డు గ్రహీతలకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా అనిత మాట్లాడారు. సమాజానికి ఉపయోగపడేది ఈ వర్క్‌షాప్ అని చెప్పుకొచ్చారు. ఆపరేషన్ ట్రేస్‌లో భాగంగా 900 మంది పిల్లలను రక్షించామని వివరించారు. వివిధ దేశాల్లో చిక్కుకున్న180 మందిని కూడా రక్షించామని తెలిపారు. పోలీస్ శాఖలో కూడా నూతన టెక్నాలజీతో శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. పోలీస్ వ్యవస్థ, న్యాయ వ్యవస్థ పటిష్ఠంగా ఉంటేనే.. ప్రజాస్వామ్యం పటిష్ఠంగా ఉంటుందని హోం మంత్రి అనిత పేర్కొన్నారు.

## జ్యోతిరావు పూలే చిత్రపటానికి నివాళులు



మిర్యాలగూడ, ఏప్రిల్ 11, మన సాక్షి:

పట్టణంలోని జ్యోతిరావు పూలే భవనం నందు బీసీ జే.ఏ.సీ ఆధ్వర్యంలో నిర్వహించిన మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకల్లో శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి పాల్గొని.. పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం బీసీ జేఏసీ ఆధ్వర్యంలో బీసీ ప్రజా ప్రతినిధులను సన్మానించారు.ఈ కార్యక్రమంలో బీసీ కుల సంఘాల నాయకులు, బీసీ జేఏసీ నాయకులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు..

## మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలు

మిర్యాలగూడ, ఏప్రిల్ 11, మన సాక్షి:



మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ తెలంగాణ రాష్ట్ర బీసీ విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పోగుల సైదులు గౌడ్ హాజరై పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రముఖ సంఘ సంస్కర్త, మహిళా విద్యా ఉద్యమ పితామహుడు, కుల వివక్ష వ్యతిరేకి అయిన పూలే, 1827 ఏప్రిల్ 11న, మహారాష్ట్రలో జన్మించారు. ఆయన సమానత్వం, విద్య మరియు సామాజిక న్యాయం కోసం చేసిన కృషిని ఈ రోజు స్మరించుకుంటరని అన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే మహిళలకు, అణగారిన వర్గాలకు (దళితులు, మాలీలు) విద్యను అందించేందుకు సతీమణి సావిత్రిబాయి పూలేతో కలిసి కృషి చేశారు.ఈకార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి గంధం శ్రీనివాస్ టిడిపి రాష్ట్ర నాయకులు బాలాజీ గోస్వామి, మల్లేష్ నాయి సోషల్ మీడియా కన్వీనర్ సుభాషిని నాయకులు శ్రీను, రవి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జ్యోతిబాపూలే జయంతి వేడుకలు

మిర్యాలగూడ, ఏప్రిల్ 11, మన సాక్షి:




మిర్యాలగూడలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బఖల్ వాడి నందు ఘనంగా బడుగు– బలహీన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిబాపూలే 199వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు.. పూల చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అన్నమయ్య జిల్లా ఫ్యాప్టో చైర్మన్ గా హేమలత ఎన్నిక..!

రామసముద్రం,ఏప్రిల్ 11,మన సాక్షి:



అన్నమయ్య జిల్లా అనునిత్యం ఆమె నిరుపేదల విద్యార్థులకు సేవా కార్యక్రమాలు అందిస్తున్నారు. నిరుపేదల సంక్షేమం కోసం తపిస్తున్నారు.తోటి ఉపాధ్యాయులు, ఉద్యోగస్తులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం రోడ్డెక్కుతున్నారు. తాను పనిచేసే పాఠశాల అభివృద్ధి కోసం అహర్నిషలు కృషి చేస్తున్నారు. ఈమె సేవలను గుర్తించి పలుమార్లు ఉత్తమ ప్రశంసా పత్రాలు, అవార్డులు, సన్మానాలు, పదవులు పొందారు. ఆమె హేమలత. రామసముద్రం ఈస్ట్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలుగా పనిచేస్తుంది. ప్రస్తుతం అన్నమయ్య జిల్లా యూటీఎఫ్ ప్రధాన కార్యదర్శి పదవిలో కొనసాగుతున్నారు. అంతకుముందు మండల, నియోజకవర్గ స్థాయిలో పనిచేశారు. ఇప్పుడు ఏం అతను జిల్లా ఫ్యాప్టో చైర్మన్ గా నియమిస్తూ ఉత్తర్వులు అందజేశారు. ఎంతో కీలకమైన ఈ పదవిలో చైర్మన్ గా నియమిస్తూ ప్రాధాన్యత ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమెకు జిల్లా ఆర్థిక కార్యదర్శి టి. భాస్కర్ రెడ్డి, యుటిఎఫ్ కార్యవర్గ నాయకులు, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. తనకు ఈ పదవి రావడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి హేమలత కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రీరామన్న కళ్యాణ కానుక అందజేత

వేములపల్లి, ఏప్రిల్ 11, మన సాక్షి:



మండలంలోని రావులపెంట గ్రామానికి చెందిన ఇంద్రపల్లి లింగయ్య–ఉమ దంపతుల కుమార్తె మనీష వివాహానికి శనివారం శ్రీ రామన్న కళ్యాణ కానుకను గ్రామ సర్పంచ్ సందరబోయిన చంద్రయ్య అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పల్లా గోవర్ధన్, వార్డు మెంబర్ చింతపల్లి నాగరాజు, బిఆర్ఎస్ నాయకులు పసుల రమేష్, పొడిశెట్టి సైదులు, శేఖర్ రెడ్డి, వంగాల సంజీవ చారి, నాగయ్య, ఇంద్రపల్లి నరేష్, పజ్జూరి అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

# జ్యోతిరావు పూలే గొప్ప సంస్కర్త..!

మిర్యాలగూడ, ఏప్రిల్ 11, మన సాక్షి:

మహాత్మ జ్యోతిరావు పూలే గొప్ప సంస్కర్తయని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. శనివారం స్థానిక సాగర్ రోడ్ లోని అనే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశపు సాంస్కృతిక పునరుజ్జీవన పతాకగా పేరుగాంచిన ఆ మహనీయుడు జన్మించి రెండు వందల యేళ్లు కావస్తున్నా.. నేటికీ ఆయన జీవితం గురించి, ఆయన చేపట్టిన ఉద్యమాల గురించీ దేశ ప్రజలలో ప్రచారం తక్కువగానే ఉన్నదన్నారు.అంతకు ముందు ఆయన ఉనికిని కాలరాసే ప్రయత్నాలు సాగినవని, మూఢాచారాలనీ, మనువాద భావజాలాన్నీ తమ స్వార్థ ప్రయోజనాల కోసం వాడుకున్న ఆధిపత్య శక్తులు.. తమకు వ్యతిరేకంగా ప్రజల్లో ప్రచారం చేసిన వారి నోరునొక్కడమో.. వారి చరిత్రను కనుమరుగు చేసే కుట్రలు పన్నడమో చేశాయన్నారు.సమసమాజం కోసం ఉద్యమించిన పూలే ప్రస్తావన.. నేటికీ పాఠ్యాంశాలలో చోటు దక్కించుకోలేదని వాపోయారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు మల్లేష్,వెంకటేశ్వర్లు గౌతమ్ రెడ్డి, మంగారెడ్డి పరశురాములు, లక్ష్మీనారాయణ,మల్లయ్య,ఏసుబాబు సామాజికవేత్త డాక్టర్ రాజు తదితరులు పాల్గొన్నారు.



# దక్షిణాది రాష్ట్రాలను బలహీన పరచే కుట్ర

హైదరాబాద్: కుల గణన చేస్తామని ప్రకటించిన కేంద్రం ఆ లెక్కలు పరిగణలోకి తీసుకోకుండా 2011 జనాభా లెక్కల ఆధారంగా నియోజకవర్గాల పునర్విభజన చేపడితే దక్షిణాది రాష్ట్రాల ఉనికే ప్రశ్నార్థకంగా మారుతుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శనివారం ఆయన రవీంద్ర భారతి తో ఏర్పాటు చేసిన మహాత్మా పూలే ద్విశతాబ్ది జయంతి వేడుకల సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ 2011 జనాభా లెక్కల ప్రకారం మాత్రమే పరిగణలో తీసుకొని నియోజకవర్గాల పునర్విభజన చేపడితే దక్షిణాది అవసరం లేకుండానే కేంద్రంలో ప్రభుత్వాలు ఏర్పడతాయని తెలిపారు. కుల గణన చేయకుండా నియోజకవర్గాల విభజన చేపడితే ఫలితం మరోరకంగా ఉంటుందని డిప్యూటీ సీఎం అన్నారు. దక్షిణాది రాష్ట్రాలు పెద్ద ఎత్తున సామాజిక మార్పునకు నాంది పలుకుతున్నాయని, కేంద్రంపై ఒత్తిడి తెస్తున్నాయని ద్రవిడ రాష్ట్రాలను బలహీన పరిచేందుకు కేంద్రం నుంచి వచ్చే పన్నుల వాటాలో భారీగా తగ్గింపులు చేశారని డిప్యూటీ సీఎం వివరించారు.అదే ఉత్తరాది బీహార్ నుంచి కేంద్రానికి రూపాయి వెళితే తిరిగి కేంద్రం నుంచి ఆ రాష్ట్రానికి 6.53 రూపాయలు వెళుతున్నాయని, ఉత్తరప్రదేశ్ నుంచి కేంద్ర ప్రభుత్వానికి రూపాయి వెళితే తిరిగి ఆ రాష్ట్రానికి పన్నుల వాటాల రూపంలో 2.17 రూపాయలు వెళుతున్నాయని డిప్యూటీ సీఎం వివరించారు. దక్షిణాది రాష్ట్రాల పట్ల జరుగుతున్న వివక్ష, కేంద్రం ఉద్యమాలను కట్టడి చేస్తున్న తీరు, నియోజకవర్గాల పునర్విభజన అంశంపై కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో ఇటీవల పెద్ద ఎత్తున చర్చ జరిగిందని డిప్యూటీ సీఎం తెలిపారు.

÷యోజకవర్గాల పునర్విభజనలో కుల గణన ను పరిగణలోకి తీసుకోకపోతే యావత్ భారత దేశంలోని బలహీన వర్గాలకు నష్టం జరుగుతుందని, మనకోసం



మనం పోరాడాల్సిన అవసరం ఏర్పడిందని డిప్యూటీ సీఎం తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి ప్రజా ప్రభుత్వం బడ్జెట్లో పెద్ద ఎత్తున ప్రజలే కేంద్రంగా నిధులు కేటాయించింది ఇదే జరిగితే తమకు పెద్ద ఎత్తున నష్టం జరుగుతుందని భావించి రాష్ట్రంలో ఫ్యూడల్ శక్తుల పునరేకికరణ ప్రయత్నం జరుగుతుందని డిప్యూటీ సీఎం హెచ్చరించారు. బహుజనులు ఏకం కావాలి ప్రజా ప్రభుత్వాన్ని నిలబెట్టుకోవాలని పిలుపునిచ్చారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని కాంగ్రెస్ అమల్లోకి తీసుకువచ్చింది బీసీ సబ్ ప్లాన్ డిమాండ్ తాజాగా తెరపైకి వచ్చింది ఈ అంశాన్ని కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ఆలోచన చేస్తామని డిప్యూటీ సీఎం తెలిపారు. అంతరాలు లేని సమాజం కోసం జనాభా ఆధారంగా నిధులు కేటాయించాలి, జనాభా దామాషా ప్రకారం నిధులు ఖర్చు చేసినప్పుడే సకల సమస్యలకు పరిష్కారం లభిస్తుందని తెలిపారు. సామాజిక న్యాయం కోసం తమ ప్రభుత్వం కట్టుబడి ఉంది ఎన్ని అవాంతరాలు వచ్చినా నిటారుగా నిలబడుతుందని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు.

భారతదేశంలో కులం అనేది వాస్తవం అధికారంలోకి రాగానే కుల సర్వే చేపడతామని మా నాయకుడు రాహుల్ గాంధీ ఎన్నికల ముందు ప్రకటించారు ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే కుల సర్వే చేసి రాష్ట్రంలో 56? మంది బీసీలు ఉన్నారని తమ ప్రభుత్వం లెక్క కట్టి చెప్పిందని తెలిపారు. వంద సంవత్సరాల క్రితం బ్రిటిష్ వారు కుల సర్వే చేశారు ఆ తర్వాత దేశంలో కుల సర్వే చేసిన ఏకైక రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. కుల వివక్ష, ఎన్ని ఇబ్బందులు ఎదురైనా కుంగిపోకుండా తట్టుకొని నిలబడాలి అని ఆచరించి భవిష్యత్తు తరాలకు ఆదర్శంగా నిలబడ్డారు అందుకే మహాత్మా పూలే మహానుభావుడు అయ్యారు అని తెలిపారు.

ప్రజా ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ ఓసి అన్ని వర్గాల పిల్లలు 12వ తరగతి వరకు ఒకే చోట చదువుకునేలా అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నామని తెలిపారు. అధికారంలోకి రాగానే 40 శాతం డైట్ 200శాతం కాస్మోటిక్ చార్జీలు పెంచామని, మన బిడ్డలు ఎవరు అర్ధాకలితో ఉండకూడదనే మంచి ఉద్దేశంతో ప్రతిరోజు నాణ్యమైన డైట్ ను అందించడమే కాదు వాటిని పర్యవేక్షించేందుకు చీఫ్ సెక్రటరీ నుంచి మండల స్థాయి అధికారి వరకు సీఎం నుంచి సర్పంచి వరకు గురుకులాలు సంక్షేమ వసతి గృహాలు సందర్శించాలి అవసరమైతే అక్కడే నిద్రించాలని నిబంధన పెట్టి ఎప్పటికప్పుడు నివేదికలు తీసుకుంటున్నట్టు డిప్యూటీ సీఎం వివరించారు. జూన్ 2 నుంచి ప్రభుత్వ పాఠశాలల్లోనే 20 లక్షల మంది విద్యార్థులకు ఉదయం పూట అల్పాహారం పథకం ప్రారంభిస్తున్నామని, ప్రతి నియోజకవర్గంలో 15 కోట్లతో సకల సౌకర్యాలతో తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ప్రారంభిస్తున్నామని డిప్యూటీ సీఎం ప్రకటించారు. కుల వృత్తులపై ఆధారపడి జీవనం సాగిస్తున్న వారికి ఉచితంగా విద్యుత్తు అందిస్తున్నామని తెలిపారు.

# బిఆర్ఎస్‌లోకి వెళ్లి జీవన్ రెడ్డి తప్పు చేశారు

### కాంగ్రెస్ పట్ల ప్రజల్లో పెరుగుతున్న ఆదరణ

### టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్



ములుగు: కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరి మాజీ మంత్రి జీవన్ రెడ్డి తప్పుచేశారని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ వ్యాఖ్యానించారు. ఇన్నాళ్లూ తమకంటే ఎక్కువగా బీఆర్ఎస్ అవినీతిపై మాట్లాడిన ఆయన ఆ పార్టీతో చేతులు కలపడం బాధాకరమని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ముక్కలైందని.. ఆస్తుల కోసం కొట్టుకుంటున్నారని విమర్శించారు. బీజేపీకి తెలంగాణలో ఆదరణ లేదని అన్నారు. శనివారం ములుగు జిల్లాలో మహేశ్ కుమార్ గౌడ్ పర్యటించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇప్పటికే బిఆర్ఎస్‌లోకి వెళ్లిన వారి గతి ఏమయ్యిందో చూశామని అన్నారు. బిఆర్ఎస్‌లో కుటుంబానికే ప్రాధాన్యమని అన్నారు. కాంగ్రెస్ పట్ల ప్రజల్లో రోజురోజుకూ ఆదరణ పెరుగుతోందన్నారు. ఉన్నఫలంగా ఎన్నికలు జరిగితే కాంగ్రెస్ 100స్థానాల్లో గెలుస్తుందని మహేశ్ కుమార్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. దశా, దిశా లేకుండా పదేళ్లు కేసీఆర్ పరిపాలన చేశారని, రూ.8 లక్షల కోట్లు అప్పు చేశారని ఆరోపించారు. రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను తమ ప్రభుత్వం నిలబెట్టుకుంటుందని తెలిపారు. కాంట్రాక్టర్లు ఇచ్చే డబ్బులతో జేబులు నింపుకోవడంతోనే కాళేశ్వరం కూలిపోయిందని మహేశ్ కుమార్ గౌడ్ విమర్శలు చేశారు.

# వాటర్ బిల్లు బకాయిల పేరుతో మెసేజ్‌లు



హైదరాబాద్: హైదరాబాద్ నగరంలో సైబర్ నేరగాళ్లు కొత్త తరహా మోసాలకు పాల్పడుతున్న ఘటనలు వెలుగులోకి వచ్చాయని హైదరాబాద్ కమిషనర్ వీసీ సజ్జనార్ తెలిపారు. వాటర్ బోర్డు బిల్లుల పేరుతో ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ, వారి వ్యక్తిగత, బ్యాంకింగ్ వివరాలను దోచుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయని వెల్లడించారు. ఈ మోసాలు ముఖ్యంగా హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు పేరుతో జరుగుతున్నట్లు గుర్తించామని అన్నారు. ఈ మేరకు సీపీ సజ్జనార్ సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా ఓ ట్వీట్ పెట్టారు. మీ నీటి కనెక్షన్ కట్ చేస్తామంటూ వచ్చే ఫోన్ కాల్స్ లేదా మెసేజ్‌లతో భయపడవద్దని అన్నారు. సైబర్ కేటుగాళ్లు పన్నే వలలో చిక్కుకోవద్దని చెప్పారు. వాటర్ బోర్డు పేరుతో జరుగుతున్న ఈ కొత్త సైబర్ మోసాలు ప్రజలను లక్ష్యంగా చేసుకుంటారని తెలిపారు. ప్రజల భయాన్ని ఉపయోగించి వ్యక్తిగత సమాచారం, డబ్బును దోచుకునే ఈ తరహా స్కామ్‌లపై అప్రమత్తంగా ఉండటం అత్యంత అవసరమని చెప్పారు. ప్రజలు అప్రమత్తంగా ఉంటేనే సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడకుండా తమ కష్టార్జితాన్ని రక్షించుకోవచ్చని పోలీసులు పేర్కొన్నారు.

సైబర్ నేరగాళ్లు ముందుగా వినియోగదారులకు ఫోన్ చేసి, 'మీ వాటర్ బిల్లు బకాయి ఉందని, వెంటనే చెల్లించకపోతే కనెక్షన్ కట్ చేస్తాం' అంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారని పోలీసులు తెలిపారు. ఈ విధంగా ప్రజల్లో భయాన్ని సృష్టించి, ఒత్తిడి చేస్తున్నారని అన్నారు. ఆ తర్వాత ఒక అనుమానాస్పద లింక్‌ను పంపి, దాన్ని డౌన్‌లోడ్ చేసి ఇన్‌స్టాల్ చేయాలని సూచిస్తున్నారని చెప్పారు. ఇది అసలు అధికారిక యాప్ కాకుండా మాల్వేర్‌తో కూడిన ఫేక్ అని పోలీసులు హెచ్చరించారు.ఈ ఫేక్ యాప్‌ను ఇన్‌స్టాల్ చేసిన వెంటనే మొబైల్ ఫోన్‌పై పూర్తి నియంత్రణ సైబర్ నేరగాళ్ల చేతుల్లోకి వెళ్లే అవకాశం ఉందని పోలీసులు తెలిపారు. దీంతో వారు ఫోన్ కాల్స్‌ను డైవర్ట్ చేయగలరని, మెసేజ్‌లు, క్షిఖలను చదవగలరని, బ్యాంకింగ్ యాప్‌లను గమనించాలన్నారు. యూజర్ తెలియకుండానే ట్రాన్సాక్షన్లు చేయగలరని చెప్పారు. ఈ విధంగా క్షణాల్లో బ్యాంక్ ఖాతాలను ఖాళీ చేసే ప్రమాదం ఉందని పోలీసులు హెచ్చరించారు. నగర పాలక సంస్థలు, సైబర్ సెక్యూరిటీ నిపుణులు ప్రజలకు తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. గుర్తు తెలియని వ్యక్తులు పంపే ఏ ఒఖఙ్గ ÷ల్‌ను కూడా ఇన్‌స్టాల్ చేయకూడదని స్పష్టం చేశారు. ప్రజలు తమ నీటి బిల్లులను కేవలం అధికారిక వెబ్‌సైట్ లేదా అధికారిక మొబైల్ యాప్‌ల ద్వారానే చెల్లించాలని సూచించారు. అలాగే అనుమానాస్పద ఫోన్ కాల్స్ వస్తే వెంటనే స్పందించకుండా అధికారులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

# ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి కృషి చేయాలి

## జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్



**నల్లగొండ, ఏప్రిల్ 11,మన సాక్షి:**

ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. శనివారం నల్లగొండ పట్టణం క్లాక్ టవర్ సెంటర్లోప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక లో భాగంగా నిర్వహిస్తున్న ఆరోగ్య వారోత్సవం సందర్భంగా డ్రగ్స్ కంట్రోల్ రెగ్యులేటరీ స్ట్రేన్తేనింగ్ డే జిల్లా డ్రగ్స్ కంట్రోల్ పరిపాలన విభాగం, జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ, తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో మరియు పోలీస్ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన మత్తు పదార్థాల నిర్మూలన అవగాహన ర్యాలీని నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డ్రగ్స్ వినియోగం సమాజానికి పెద్ద ముప్పుగా మారుతోందని, ముఖ్యంగా యువతను దారి తప్పించే ప్రమాదం ఉందని అన్నారు.మత్తు పదార్థాల నివారణలో భాగంగా జిల్లా వ్యాప్తంగా 300 మందికి పైగా విద్యార్థులు, డ్రగ్ లైసెన్స్ హోల్డర్లు పాల్గొని మత్తు మందుల వినియోగం, నకిలీ మందుల నియంత్రణ, ఆంటీబయాటిక్ నిరోధకత వంటి కీలక అంశాలపై అవగాహన కల్పించడం అభినందనీయమన్నారు. మందుల కొనుగోలు సమయంలోక్యూ ఆర్ కోడ్ వెరిఫికేషన్ వంటి సాంకేతిక పద్ధతులను ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు. ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు అమ్మడం పూర్తిగా నిషేధమని, ఫార్మసీలు ప్రభుత్వ నిబంధనలను కచ్చితంగా పాటించాలని కలెక్టర్ హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. డ్రగ్స్ నియంత్రణలో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయడం వల్ల మంచి ఫలితాలు వస్తాయని పేర్కొంటూ, ప్రజల సహకారం కూడా అత్యంత అవసరమని తెలిపారు. ఈ ర్యాలీలో మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి,ఏ ఎస్ పి రమేష్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పుట్ల శ్రీనివాస్ జిల్లా డ్రగ్స్ ఇన్స్పెక్టర్ సిహెచ్ సంపత్, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ నేత నరసింహ రావు. విద్యార్థులు, అధికారులు, పాల్గొన్నారు.

# అంతరాష్ట్ర డీజిల్ దొంగల ముఠా అరెస్ట్..!

**ఆరుగురు నిందితులు అరెస్ట్ ఒకరు మైనర్**

**వీరి వద్ద నుండి 1000 లీటర్ల డీజిల్,రెండు డీసీఎం వాహనాలు,6 మొబైల్ ఫోన్లు, వడ్లపట్టాలు (సుమారు రూ.40 లక్షల విలువ) స్వాధీనం**

**జిల్లా అదనపు ఎస్పీ జి.రమేష్**



**నల్గొండ, ఏప్రిల్ 11,మన సాక్షి:**

నల్గొండ జిల్లా పరిధిలో జాతీయ రహదారులు ఇతర హైవేలపై రాత్రి సమయంలో ఆగి ఉన్న లారీలు, ట్రక్కులు మరియు ఇతర భారీ వాహనాల నుండి వరుసగా డీజిల్ దొంగతనాలు జరుగుతున్న ఘటనలు ఇటీవల ఎక్కువగా జరుగుతుండడంతో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు డీజిల్ దొంగతనాలను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్టు అదన పేస్టు రమేష్ తెలిపారు. శనివారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ నల్లగొండ డిఎస్పి శివరాం రెడ్డి ఆధ్వర్యంలో సిసిఎస్ ఇన్స్పెక్టర్ జితేందర్ రెడ్డి, చిట్యాల సిఐ నాగరాజు పర్యవేక్షణలో రెండు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, హైవేలు,అనుమానాస్పద ప్రాంతాల్లో గస్తీ పెంచడం జరిగిందని చెప్పారు.ఈ క్రమంలో పదవ తేదీ రాత్రి రాత్రి సమయంలో చిట్యాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో హైవేపై అనుమానాస్పదంగా నిలిపి ఉంచిన ఒక డీసీఎం వాహనాన్ని గమనించామని అందులోనే వాహనాన్ని తనిఖీ చేయగా, వడ్లపట్టాల చాటున డీజిల్ తో నిండిన క్యాన్లు దాచిపెట్టినట్లు గుర్తించారు. మొత్తం సుమారు 400 లీటర్ల డీజిల్ అక్కడ లభించిందని అందులో ఉన్న డ్రైవర్ బాలకృష్ణ ఇతరులను అదుపులోకి తీసుకొని విచారణ జరపగా హైవేపై ఆగి ఉన్న గుర్తు తెలియని లారీల నుండి డీజిల్ దొంగతనం చేసినట్లు ఒప్పుకున్నట్లు అదనపు ఎస్పీ రమేష్ తెలిపారు. ముఠాకు చెందిన మరికొంత మంది సభ్యులు మరో డీసీఎం వాహనంతో కొంత దూరంలో ఉన్నట్లు సమాచారం రావడంతోదీనిపై వెంటనే స్పందించి ఆ ప్రాంతంలో గాలింపు చేపట్టి రెండవ డీసీఎం వాహనాన్ని కూడా గుర్తించి, దానిలో మిగతా డీజిల్ మరియు మొత్తం 6 గురు ముఠా సభ్యులను అదుపులోకి తీసుకోవడం జరిగిందని తెలిపారు.ముడావత్ గాంధీ నాయక్,ముడావత్ వెంకటేశ్వర్లు నాయక్,బనావత్ తుల్స్య నాయక్, .ముడావత్ బాలకృషరామవత్ వాగ్య నాయక్, మైనర్ బాలుడులను అరెస్ట్ చేశామన్నారు. సందర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ హైవేలపై ప్రయాణించే ప్రజలు మరియు వాహనదారులు, అనుమానాస్పద వ్యక్తులు లేదా డీజిల్ దొంగతనాలు గమనించిన వెంటనే 100 ద్వారా పోలీసులను సంప్రదించాలని కోరుతున్నారు. చాలా సందర్భాలలో బాధితులు వెంటనే ఫిర్యాదు చేయకపోవడం వల్ల నేరస్తులు తప్పించుకునే అవకాశాలు పెరుగుతున్నాయని పోలీసులు తెలిపారు.ఈ కేసులోని ముఠా సభ్యులను నల్గొండ డి.ఎస్.పి. కె.శివరాం రెడ్డి

పర్యవేక్షంలో పట్టుకోవడంలో ప్రతిభ కనపరిచిన, నల్గొండ సి.సి.ఎస్ ఇన్స్పెక్టర్ లు ఎమ్.జితేంధర్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, చిట్యాల సిఐ నాగరాజు, చిట్యాల ఎస్.ఐ రవి కుమార్, సిసిఎస్ ఎస్ఐలు విజయ్ కుమార్, మధు, సతీష్ వర్మ సి.సి.ఎస్ హెడ్ కానిస్టేబుల్స్ విష్ణువర్ధన గిరి, పుష్పగిరి, వహీద్ పాషా, శ్రీను, కానిస్టేబుల్స్, అస్రర్ దస్తాగిరి , సాయికుమార్, జూనేద్ , శివరాజు, నరేశ్ మరియు ఇతర సిసిఎస్ సిబ్బందిని జిల్లా ఎప్.పి. ప్రత్యేకంగా అభినందించి రివార్డులను ప్రకటించారు.

# విద్యతోనే సామాజిక సమానత్వం సాధ్యం



**మిర్యాలగూడ, ఏప్రిల్ 11, మన సాక్షి:**

విద్యతోనే జీవితాల్లో సుస్థిరమైన మార్పులు సాధ్యమవుతాయన్న ఆశయంతో పోరాడిన మహనీయులు మహాత్మా జ్యోతిబా పూలే జీవితం అందరికీ ఆదర్శమని, ఆయన ఆశయాలను నెరవేర్చే దిశగా మనమంతా కృషి చేయాలని బీసీ జేఏసీ మిర్యాలగూడ పట్టణ అధ్యక్షులు బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్ అన్నారు. శనివారం స్థానిక పట్టణంలో సాగర్ రోడ్ లో మహాత్మాజ్యోతిరావ్ పూలే విగ్రహానికి,బీసీ బాలికల వసతి గృహంలో,బీసీ బాలుర వసతి గృహంలో 199వ జయంతి పురస్కరించుకొని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి బీసీ జేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. అనంతరం బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి,భారతీయ సామజిక సంఘ సంస్కర్త, బడుగు బలహీన వర్గాల విద్యభివృద్ధికి బాటలు చూపిన విద్యావేత్త, సామాజిక విప్లవానికి పునాదులు వేసిన ఉద్యమకారుడు, సమ సమాజ స్థాపనలో భవితరాలకు స్ఫూర్తి ప్రదాత, కులవ్యవస్థ పై పోరాడిన యోధుడు, ఒకనాటి కుల, వర్ణ వ్యవస్థల వల్ల దళితులు, బడుగు, బలహీన వర్గాలు తీవ్ర వివక్షతకు గురయ్యారని, అలాంటి సమాజంలో 1827లోనే మహిళల అభ్యున్నతికి పూలే చేసిన కృషి అపూర్వమన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు యర్రబెల్లి దుర్గయ్య రజక, బీసీ మహిళా సంఘం పట్టణ అధ్యక్షురాలు మండలి సావిత్రి, బీసీ వసతి గృహ బాలికల వార్డెన్ మంజుల మేడమ్, బీసీ యువజన నాయకులు సత్య ప్రకాష్ నాయుడు, బీసీ యువజన నాయకులు బంటు సైదులు ముదిరాజ్ వెంకన్న ఏడుకొండలు శ్రీనివాసరాజు హాజీ సలీమ్ కొండల్ సత్యం లలిత సంధ్య లక్ష్మమ్మ పావని హిమబిందు శ్రీజ వెన్నెల శ్రావణి ధనలక్ష్మి అంజలి వైష్ణవి భవాని సాయి రవి నవీన్ అజయ్ అఖిల్ పాల్గొన్నారు.

# వ్యభిచారం నిర్వహిస్తున్న లాడ్జి పై పోలీసుల దాడులు

**నారాయణపేట టౌన్, మార్చి 11, మన సాక్షి :**

నారాయణపేట జిల్లా కేంద్రంలోని మూన్ లైట్ డార్మెటరీ లాడ్జ్ లో వ్యభిచారం,అక్రమ కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్టు పక్కా సమాచారంతో నారాయణపేట పోలీసులు ఆకస్మిక దాడులు నిర్వహించి వ్యభిచారం నిర్వహిస్తున్న నలుగురు మహిళలను పోలీసులు పట్టుకున్నారు. అలాగే లాడ్జ్ యజమాని బుగ్గేశ్వర్ పై సంబంధిత చట్టాల ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ శివశంకర్ తెలిపారు. పట్టుబడిన మహిళలకు పోలీసులు కౌన్సిలింగ్ నిర్వహించి, వారికి అవసరమైన సహాయం అందించే చర్యలు చేపట్టారు. అనంతరం వారిని స్టేట్ హోమ్‌కు పంపిస్తున్నట్లు సీఐ తెలిపారు.ఈ సందర్భంగా సీఐ శివశంకర్, ఎస్సై వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పట్టణంలో ఇలాంటి అక్రమ కార్యకలాపాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశారు. ప్రజలు కూడా తమ పరిసరాల్లో అనుమానాస్పద కార్యకలాపాలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.ఈ దాడుల్లో పాల్గొన్న కానిస్టేబుల్ సంతోష్, మహిళ కానిస్టేబుల్స్ శిరీష, అర్చన పాల్గొన్నారు.




# తహశీల్దార్ కార్యాలయంలో జ్యోతిబా పూలే జయంతి

**గుర్రంపోడ్, ఏప్రిల్ 11,మన సాక్షి :**



నల్లగొండ జిల్లా గుర్రంపోడు మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో శనివారం మహాత్మా జ్యోతిబా పూలే 200వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.అనంతరం జూనియర్ అసిస్టెంట్ యాదగిరి మాట్లాడుతూ.. చదువుతోనే సమాజంలో మార్పు సాధ్యమని నమ్మి, విద్యా ప్రాముఖ్యతను చాటిచెప్పిన మహనీయుడు పూలే అని కొనియాడారు. గతంలో వర్ణ, వర్గ, కుల వివక్షలు ఎక్కువగా ఉన్న రోజుల్లోనే బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన విశేష కృషి చేశారని గుర్తు చేశారు. మహిళా విద్యకు పునాదులు వేసిన గొప్ప సంస్కర్త ఆయనని, నేడు ప్రభుత్వ విద్యా వ్యవస్థలో వస్తున్న మార్పులు ఆశాజనకంగా ఉన్నాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్లు సందీప్, రికార్డ్ అసిస్టెంట్లు రాంరెడ్డి, శ్రీనివాస్, జీపీఓ పురుషోత్తం, కంప్యూటర్ ఆపరేటర్ శివ, పోస్ట్‌మ్యాన్ శ్రీకాంత్, మేడి వెంకన్న, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహోన్నత వ్యక్తి జ్యోతిరావు పూలే..!

**తుంగతుర్తి,ఏప్రిల్ 11, మన సాక్షి:**



తుంగతుర్తి నియోజకవర్గంలోని తిరుమలగిరి మండల కేంద్రంలో మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు హాజరయ్యారు. పూలే విగ్రహానికి శ్రద్ధాంజలి ఘటించారు. మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఎమ్మెల్యే మందుల సామేలు మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే గొప్ప సంఘసంస్కర్త అని సమాజానికి చేసిన సేవలు ఎంతో ఆదర్శప్రాయం అని అన్నారు. తన సతీమణి సావిత్రిబాయి పూలే ను ఏడు సంవత్సరాలకే వివాహం చేసుకున్నాడని, తనకు వచ్చిన చదువు తన సతీమణి 6సావిత్రిబాయి పూలే కి రావాలని ఆమెకు చదువు చెప్పి ప్రయోజకురాలని చేసిన గొప్ప మహోన్నత వ్యక్తి మొదటి ఉపాధ్యాయురాలుగా మనదేశంలో పేరు తెచ్చుకున్నారు.అని కొనియాడారు. సీఎం రేవంత్ రెడ్డి బీసీల పట్ల గొప్ప సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని తెలియజేశారు.

# శ్రీ సాయి కృష్ణ గోకులంలో 108 గరకు స్తంభాల ప్రతిష్టస్థాపన

**చింతపల్లి,ఏప్రిల్ 11,మన సాక్షి:**



చింతపల్లి మండల కేంద్రంలోని కొలువుతీరి ఉన్న శ్రీ సాయి కృష్ణ గోకులంలో 500 గోమాతలకు ఆవశ్యకమైన ' గరకు స్తంభములను ' 108 సంఖ్యగా ఆదివారం ఉదయం 8:30 నుండి, 9:30 వరకు 108 మంది దంపతులతో( గరకు స్తంభాల దాతల)చే 108 గరుకు స్తంభాల ప్రతిష్ట కార్యక్రమం ఉపోద్ఘాతకులు బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు కరకమలములచే ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలు నిర్వహించబడుతుందని ఆలయ కమిటీ చైర్మన్ మంచి కంటి ధనంజయ పేర్కొన్నారు. శనివారం సాయిబాబా మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ మానవ జీవితాలను పునీతం చేసే ఈ పవిత్ర కార్యక్రమానికి గోమాత శక్తి యందు విశ్వాసం ఉన్న ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమానికి విచ్చేసి జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ సందర్భంగా 10:30 నుండి సాయి ప్రాంగణంలో బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు చే గరుకు స్తంభాల, విశిష్టత గోతత్వం పైన, శ్రీ షిరిడి సద్గురు సాయి తత్వం పై ద్వి ప్రవచనంలను అందించగలరని పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి సాయిబాబా భక్తులు గోమాత అభిమానులు తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ మంచి కంటి ధనంజయ, కమిటీ సభ్యులుప్రధాన కార్యదర్శి కొమిరిశెట్టి వెంకటయ్య, కోశాధికారి ఊరే కృష్ణయ్య, కుంభం పుల్లారెడ్డి, తడకమళ్ళ శ్రీనివాస్, వేద పండితులు తదితరులు పాల్గొన్నారు.

# భీమారంలో గొర్రెల కాపరి హత్య..!

**కేతేపల్లి,ఏప్రిల్ 11,మన సాక్షి:**



కేతేపల్లి మండలంలోని భీమారం గ్రామానికి చెందిన కలంచర్ల జానయ్య (65) అనే గొర్రెల కాపరి హత్యకు గురయ్యాడని శాలిగౌరారం సిఐ కె.కొండల్ రెడ్డి తెలిపారు. శనివారం ఆయన తెలిపిన వివరాల ప్రకారం భీమారం గ్రామానికి చెందిన కంచర్ల జానయ్య శుక్రవారం రాత్రి గ్రామంలోని కమ్మ బజారులో గల తన యొక్క గొర్రెల దొడ్డి వద్ద పడు కొన్నాడని, శనివారం ఉదయం జానయ్య భార్య చౌడమ్మ గొర్రెల దొడ్డి వద్దకు వెళ్లి నిద్రపోతున్న జానేను లేపటానికి దుప్పటి తీసి చూడగా అతని ముఖంపై బలమైన రక్త గాయాలు అయ్యి మంచం పైనే చనిపోయి ఉన్నాడని ఆయన తెలిపారు. జానయ్యను గుర్తు తెలియని వ్యక్తులు ఏదో తెలియని కారణం వల్ల కానీ గొర్రెలను దొంగతనం చేయడానికి వచ్చి కానీ చంపి ఉండవచ్చునని ఆయన వివరించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఆయన వివరించారు. క్రమంలో కేతేపల్లి ఎస్సై యు సతీష్, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఐలాపూర్‌లో హైడ్రా కూల్చివేతలు

**సంగారెడ్డి, ఏప్రిల్ 11, మన సాక్షి:**




సంగారెడ్డి జిల్లా అమీన్ పూర్ జిహెచ్ఎంసి పరిధిలోని ఐలాపూర్ లో కూల్చివేతలుకోర్టు పరిధిలో ఉన్న 1264 ఎకరాల భూమిని కాపాడేందుకు పెద్ద ఎత్తున తరలివచ్చిన హైడ్రా సిబ్బంది సర్వే నంబర్171,172, 173, 175,212,213 లలో న్యాయవాది ముఖీం గెస్ట్ హౌజ్ ను కూల్చి వేస్తున్న హైడ్రా అధికారులు,సుమారు రెండెకరాల భూమిలో నిర్మించిన ఫాం ఐలాపూర్ గ్రామంలో భారీగా మోహరించిన హైడ్రా అధికారులు, పోలీసు బలగాలు,కబ్జాకు గురవుతున్న ప్రభుత్వ , ఇనాం భూములను గుర్తించి ఫెన్సింగ్ వేసే అవకాశం.ఘర్షణలు వాతావరణం ఉండటంతో పోలీసుల భారీ బందోబస్తు.ఇదే గ్రామానికి గత వారం ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ, హైకోర్టు లాయర్ ముఖిమ్ ఐలాపూర్ గ్రామానికి హైడ్రా నుండి కాపాడాలని మీడియా సమావేశం నిర్వహించారు.ఆ మీడియా సమావేశం వలనే హైడ్రా ప్రాధాన్యత సంతరించుకుంది అని ఆరోపణలు

# జ్యోతిబా పూలే ఆశయాలు స్ఫూర్తి భావితరాలకు అందించాలి

**జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్**

**నల్లగొండ,ఏప్రిల్ 11,మన సాక్షి**





సమానత్వం,సామాజిక న్యాయం , నాణ్యమైన విద్య కై కృషి చేసిన మహాత్మ జ్యోతిబాపూలే ఆశయాల స్ఫూర్తి భావితరాలకు తీసుకెళ్లాల్సిన బాధ్యత అందరిపై ఉందని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శనివారం నల్గొండ జిల్లా కేంద్రంలోని క్లాక్ టవర్ వద్ద నిర్వహించిన మహాత్మ జ్యోతిబా పూలే "ద్వి శతాబ్ది" ఉత్సవాలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.కార్యక్రమానికి హాజరైన విద్యార్థులు, ఆహుతులను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో వెనుకబడిన వర్గాల వారి అభివృద్ధి కి రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నదని, ప్రత్యేకించి విద్యార్థులకు పోస్ట్ మెట్రిక్, ప్రీ మెట్రిక్ స్కాలర్షిప్ లతోపాటు, నాణ్యమైన విద్యను అందిస్తున్నట్లు చెప్పారు. జిల్లాలోని వసతి గృహాలలో ఇంకా సౌకర్యాలు అభివృద్ధి చేయాల్సి ఉందని ఆయన చెప్పారు. విద్యాభివృద్ధిలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి ఒకటి చొప్పున 200 కోట్ల రూపాయల వ్యయంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను నిర్మిస్తున్నదని, ఇందులో ఒకేసారి 2,600 పిల్లలు చదువుకోవచ్చని అన్నారు. అలాగే నియోజకవర్గానికి ఒక తెలంగాణ మోడల్ స్కూల్ ను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించినట్లు వెల్లడించారు. నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మహాత్మ జ్యోతిబాపూలే సంఘసంస్కర్త మాత్రమే కాదని ,మహిళా చదువు కోసం పోరాటం చేసిన వ్యక్తిఅని , సమాజంలో అందరూ సమానమని, సమానంగా ఉండాలని ఆలోచించారని మహిళా విద్యకై కృషి చేసిన మహానీయుడని ,వారి జీవిత చరిత్రను విస్తృతంగా విద్యార్థులకు తెలియజేయాల్సిన అవసరం ఉందని అన్నారు.

ఎమ్మెల్సీ నెలకుంటి సత్యం మాట్లాడుతూ సుమారు 200 సంవత్సరాలకు పూర్వం సమాజంలో పాతుకుపోయిన కులవివక్షతకు వ్యతిరేకంగా మహాత్మ జ్యోతిబాపూలే కృషి చేశారని ,కుల వ్యవస్థ నిర్మూలనకు దేశంలో అనేక ఉద్యమాలు జరిగాయని అన్నారు. విశ్రాంత ఐఏఎస్ చోల్లేటి ప్రభాకర్ ,వున్న కైలాస్ నేత, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, మరగొనినవీన్ గౌడ్, అడిషనల్ ఎస్పీ రమేష్, జెడ్పి సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి ,బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు చెక్కిలం రామరాజు ,దుడుకు లక్ష్మీనారాయణ, పాలడుగు నాగార్జున, కొండూరు సత్యనారాయణ, నేలపట్ల సత్యనారాయణ, వెంకన్న గౌడ్, భాష్పాక హరి కిషన్, చొల్లేటి రమేష్ ,కేశబోయిన శేఖర్, మిర్యాల యాదగిరి, రాపోలు పరమే,ష్ చిక్కాల రాములు, కంది సూర్యనారాయణ, కే శివ, కొంపల్లి బిక్షపతి, ముంతాజ్, కరుణాకర్ గౌడ్, వాసుదేవ వెంకట నరసయ్య, పంకజ్ జాదవ్ తదితరులు మాట్లాడారు. మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, డిప్యూటీ మేయర్ అమీర్ అలీ, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, జిల్లా బీసీ సంక్షేమ అధికారి సంజీవ, స్థానిక తహసిల్దార్ పరశురాం ,ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు ,తదితరులు హాజరయ్యారు.

# పురాతన దేవాలయాన్ని అభివృద్ధి చేయుటకు కృషి

**తుంగతుర్తి,ఏప్రిల్ 11, మన సాక్షి:**



తుంగతుర్తి మండల పరిధిలోని దేవునిగుట్టతండాలో ఉన్న శ్రీ శ్వెంకటేశ్వర స్వామి గుట్టపై వెలసిన పురాతన కాలమునాటి వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని వారి గుడికి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సోంకూరి జనార్ధన్ . ఈరోజు భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు. గుడి వద్ద ఉన్న కొనేరును కూడా పరిశీలించి చూడడం జరిగింది.ఈ సందర్భంగా రామన్నగూడెం తండాకు చెందిన ఆంబోతు చిన్ని కృష్ణ గారు గుడి అభివృద్ధి కోసం రూ.26,000ను గుడి పూజారి కి అందజేయడం జరిగింది. ఆలయ అభివృద్ధికి జరుగుతున్న కృషిని అభినందించిన జనార్ధన్ , భక్తుల సౌకర్యార్థం అవసరమైన మౌలిక వసతులపై దృష్టి సారిస్తానని తెలిపారు. ఈ దేవాలయం చాలా పురాతనమైనది దీని కింద దాదాపుగా 90 ఎకరాలకు పైసలు భూములు దేవుని మాన్యం ఉన్నది అట్టి భూమిశిస్తూ తో దేవాలయాన్ని అభివృద్ధి చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు. అదేవిధంగా ముఖ్యంగా గుడికి వెళ్లే రహదారి సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి త్వరలోనే పనులు చేపించేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.గత కొన్ని సంవత్సరాలుగా ఆలయ అభివృద్ధిని దగ్గరుండి పర్యవేక్షిస్తూ సేవలందిస్తున్న వెంపటి గ్రామ పెద్దలు విరాళాలతో దేవాలయాన్ని బాగు చేశారు వారితోపాటు బంజారా వాసులు సేవాలాల్ ప్రతినిధులు గ్రామ పెద్దలుసర్పంచ్ స్వాతి భాస్కర్ .కృషిని ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ స్వాతి భాస్కర్ , మాజీ ఎంపీటీసీ నరేష్ గ్రామ శాఖ అధ్యక్షులు రవి కాలు, గ్రామ పెద్దమనిషి దేశ ., ఇతర గ్రామ నాయకులు భక్తులు పాల్గొన్నారు.



# అణగారిన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలే

**తుంగతుర్తి,ఏప్రిల్ 11, మన సాక్షి:**

తుంగతుర్తి మండలంలోని జ్యోతిరావు పూలే విగ్రహాల వద్ద 109వ జయంతిని ప్రాణంగా జరుపుకున్నామన్నారు. టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాడికొండ సీతయ్య మాట్లాడుతూ అణగారిన వర్గాల ఆశాజ్యోతి. వారి హక్కులసాధన కోసం నిరంతరం పోరాడిన మహనీయుడు. త్యాగజీవి సంఘసంస్కర్త జ్యోతిబా పూలే అని కొనియాడారు. మహనీయుల త్యాగాలను భవిష్యత్ తరాలకు తెలియచేయాల్సిన బాధ్యత మనందరిమీద ఉందనీ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్ మండల నాయకులు తునికి సాయిలు. తడకమళ్ళ రవికుమార్ . మట్టిపెల్లి వెంకట్.. ఉప్పలనాగమల్లు అన్నారం సర్పంచ్ శ్రీనివాసరెడ్డి మల్లికార్జున. సాయికిరణ్. వెంకటేష్ . సాయి కుమార్. గోపగాని వెంకన్న పాల్గొన్నారు.

# వికలాంగుల ఆపద్బాంధవుడు సీఎం రేవంత్ రెడ్డి..!



**నల్లగొండ, ఏప్రిల్ 11, మన సాక్షి.**

మహిళా శిశు వికలాంగుల వయోవృద్ధుల శాఖ నల్లగొండ ఆధ్వర్యంలో జిల్లాలో దివ్యాంగులకు ఉచిత సహాయ ఉపకరణాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య వర్మ హాజరై, మాట్లాడుతూ.. దివ్యాంగుల కొరకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను తీసుకురావడం జరుగుతుందని అందులో భాగంగా దివ్యాంగులకు పెద్దన్న లాగా పాత్ర పోషిస్తూ దివ్యాంగుల జీవితాలు వెలుగు నింపుతున్న మహనీయుడు మన ముఖ్యమంత్రి రేవంతన్న అని అన్నారు. గత ప్రభుత్వాలు దివ్యాంగులను సకలాంగులు వివాహం చేసుకుంటే కేవలం లక్ష రూపాయలు ఇచ్చేవారు ఈ ప్రభుత్వం, ప్రజా ప్రభుత్వం దివ్యాంగులు దివ్యాంగులను వివాహం చేసుకున్నా కానీ 2 లక్షల రూపాయల ప్రోత్సాహం అనేది ఇవ్వడం గొప్ప నిర్ణయమని ఈ ప్రజా ప్రభుత్వంలో దివ్యాంగులకు ఉద్యోగ అవకాశాల్లో నాలుగు శాతం రిజర్వేషన్లను, ఉన్నత విద్యలో ఐదు శాతం రిజర్వేషన్లు ఇందిరమ్మ ఇళ్లలో ఐదు శాతం రిజర్వేషన్లను కల్పిస్తూ ప్రభుత్వం జీవోలను కూడా తీసుకురావడం జరిగిందని దివ్యాంగుల పెన్షన్ పెంపు కోసం కూడా తీవ్రమైనటువంటి కృషి జరుగుతుందని ఈ ప్రజా ప్రభుత్వంలో దివ్యంగా సోదరులకు భవిష్యత్తులో మరిన్ని ఉచిత ఉపకరణాలను ఇవ్వడానికి కృషి చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. నల్గొండ జిల్లాలో దివ్యాంగ సోదరులకు గతంలో ఎన్నడూ లేనివిధంగా 112 రెట్రో ఫిట్టర్ మోటర్ వెహికల్స్ ని మంజూరు చేయడం జరిగింది గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ ప్రజా ప్రభుత్వంలో ఒక సంవత్సరంలోనే దివ్యాంగులకు పెద్ద ఎత్తున ఈ కార్ట్ బండ్లు, లాప్టాప్స్, 5జి మొబైల్స్ వీల్ చైర్స్, వివిధ రాకలైన ఉచిత పరికరాలు మంజూరు చేయడం జరిగిందని దివ్యాంగుల జీవనోపాదులను మెరుగుపరచడం కోసం ప్రభుత్వం అవకాశాలు మెరుగుపరచడం కోసం కృషి చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిని కెవి కృష్ణవేణి,వార్డెన్ వెంకటరెడ్డి సీనియర్ అసిస్టెంట్ బాలయ్య ఆఫీస్ సిబ్బంది నవీన్, సునీల్, కొత్త వెంకన్న దివ్యాంగ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కేజీన్నర గంజాయి స్వాధీనం.. నలుగురు అరెస్ట్..!



**మేళ్లచెరువు,ఏప్రిల్ 11,మన సాక్షి:**

గంజాయి విక్రయిస్తున్న నలుగురు వ్యక్తులను సూర్యాపేట జిల్లా మేళ్లచెరువు పోలీసులు శనివారం అదుపులోకి తీసుకున్నారు.ఎస్సై పరమేష్ తెలిపిన వివరాలు.. మేళ్లచెరువు మండలం వెంకట్రామాపురం గ్రామ సమీపంలో గంజాయి విక్రయిస్తున్నారన్న సమాచారం వచ్చింది.సిబ్బందితో కల్సి ఉదయం సదరు ప్రదేశంలో మాటు వేశాం.అక్కడికి నలుగురు వ్యక్తులు చేరుకుని పాలిథీన్ కవర్లతో తెచ్చుకున్న గంజాయిని పంచుకుంటుండగా వారిని పట్టుకుని అదుపులోకి తీసుకున్నామని అన్నారు.వారి నుండి కేజీన్నర గంజాయి స్వాధీనం చేసుకున్నామని తెలిపారు.ఎపి లోని అనకాపల్లి కి చెందిన గంద్రోతు వెంకట శ్రీహర్ష స్థానికంగా ఓ పరిశ్రమలో సెక్యూరిటీ గార్డ్ గా పని చేస్తూ,గంజాయిని కొని ఇక్కడ అమ్ముతున్నట్లు గుర్తించామన్నారు. డిసిఎం డ్రైవర్లుగా పని చేస్తున్న ఎర్రగట్టుకు చెందిన పందిరి నర్సింహారావు,మఠంపల్లికి చెందిన కామల్ల శ్రీనివాస్,కోదాడ మండలం రామలక్ష్మీ పురంకు చెందిన ఫౌల్ట్రీ యజమాని తుపాకుల ఉపేందర్ రెడ్డి లకు శ్రీహర్ష గంజాయిని కొంత కాలంగా విక్రయిస్తున్నట్లు తెలిపారు. ఇలా వీరందరూ తమ పరిచయస్తులకు అమ్మకాలు జరుపుతున్నట్లు తేలిందని అన్నారు.నిందితుల నుండి గంజాయితో పాటు సెల్ ఫోన్లు,ఒక బైక్ స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై వివరించారు.

# కేతేపల్లిలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి

**కేతేపల్లి,ఏప్రిల్ 10,మన సాక్షి:**



కేతేపల్లి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం లో మహాత్మా జ్యోతిరావు పూలే 199 జయంతిని శనివారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ బీరం జాన్ రెడ్డి మాట్లాడుతూ భారతీయ సాంఘిక సంస్కర్త, విద్యావేత్త, అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన గొప్ప నాయకుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని అన్నారు. ఆయన ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కేతేపల్లీ కార్యదర్శి నరేష్, రాయప్ప, రవి, మంగమ్మ, వెంకటయ్య ,వెంకట్, సురేష్, లచయ్య, సైదులు, వేణు, తదితరులు జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

# ఆయిల్ ఫామ్ మొక్కల పెంపకంతో రైతుకు అధిక దిగుబడులు

**చింతపల్లి,ఏప్రిల్ 11,మన సాక్షి:**




గ్రామాల్లోని రైతులు ఆయిల్ ఫామ్ మొక్కల పెంపకంపై ఆసక్తి చూపి అధిక దిగుడలను సాధించవచ్చునని వర్కలా గ్రామ సర్పంచ్ కురుమేటి పుష్పలత, పేర్కొన్నారు. శనివారం చింతపల్లి మండలం పరిధిలోని వరక్కాల గ్రామంలో పతంజలి ఫుడ్ లిమిటెడ్, ఉద్యాన వన శాఖ వారి ఆధ్వర్యంలో రైతులకు ఆయిల్ ఫామ్ మొక్కల పెంపకం పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఉద్యానవన శాఖ వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఆయిల్ ఫామ్ మొక్కల పెంపకం కోసం సబ్సిడీ కూడా అందజేస్తుందని వారు వివరించారు, నల్లగొండ జిల్లాలోని వివిధ మండలాల్లో ఎంతోమంది రైతులు ఆయిల్ ఫామ్ మొక్కల పెంపకం కోసం ఎంతో ఆసక్తి చూపిస్తున్నారని వారు పేర్కొన్నారు. మొక్కలు సాగు చేసేందుకు ముందుకు వచ్చే రైతుల కోసంప్రభుత్వ సబ్సిడీ అందజేస్తుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్క రైతు సద్వినియోగపరచుకోవాలని వారు రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు కంపెనీ సిబ్బంది పేర్ల మల్లేష్,కృష్ణయ్య, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# స్ఫూర్తిప్రదాత మహాత్మా జ్యోతి రావు పూలే

**చింతపల్లి,ఏప్రిల్ 11,మన సాక్షి:**



బడుగు,బలహీన వర్గాల ఆశాజ్యోతి జోతిరావు పూలే అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.జ్యోతిబా పూలే జయంతిని పురస్కరించుకుని శనివారం డిండి మండలం సింగరాజుపల్లి గ్రామంలో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..వర్ణ వివక్షను రూపుమాపడం కోసం, దళిత బహుజన మహిళ వర్గాల అభ్యున్నతి కోసం పూలే ఆచరించిన కార్యాచరణ మహోన్నతమైనది అని ఆయన అన్నారు. బడుగు, బలహీన వర్గాల ఆత్మ గౌరవం, సమ సమాజ పునర్నిర్మాణం కోసం అహర్నిశలు కృషి చేసిన మహనీయుడు జ్యోతిబా పూలే అని అభివర్ణించారు.ఆ మహనీయుని జయంతి సందర్భంగా ఆయన చేసిన సేవలు స్మరించుకుంటూ వారి ఆశయ సాధనకు అందరం పునరంకితం అవుదాం అని ఆయన అన్నారు. పూలే ఆశయ సాధన కోసం కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం మహిళల విద్యా ప్రమాణాలను పెంచేందుకు అధిక ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. పూలే ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రాజీనేని వెంకటేశ్వర్ రావు, ఎర్రగుంటపల్లి సర్పంచ్ మాల్ రెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ సర్పంచ్ రవీందర్ రావు, గొడుగు వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు..

# ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

**కొడంగల్ ఏప్రిల్ 11,మన సాక్షి:**



కొడంగల్ నియోజకవర్గం నారాయణపేట జిల్లా, మద్దూరు మండలం కేంద్రంలో జ్యోతిరావు పూలే చిత్రపటానికి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం కార్యదర్శి మరికంటి వెంకటేష్ మాట్లాడుతూ, జ్యోతిరావు పూలే 1827 ఏప్రిల్ 11న మహా రాష్ట్రలోని సతారా జిల్లాలో జన్మించారు. ఆయన కుటుంబం పూల వ్యాపారం చేసేవారని, అందుకే పూలే అనే పేరు వచ్చిందని అన్నారు. సమాజం విద్య ద్వారానే అభివృద్ధి చెందుతుందని భావించి నిరుపేదలకు ,మహిళలకు ఉచిత విద్యను అందించిన దర్శనికులు మాత్మ జ్యోతిరావు పూలే అని ఆయన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో మద్దూర్ మున్సిపాలిటీ అంబేద్కర్ సంఘం కార్యదర్శి మరికంటి వెంకటేష్, తెలంగాణ ప్రజా ఉద్యమ నాయకులు గౌరగల కృష్ణ మోరియా, నారాయణపేట జిల్లా స్వేరో ఉపాధ్యక్షుడు ఎడ్ల పున్నయ్య , ఎస్సీ సెల్ శంకర్, మద్దూర్ మున్సిపాలిటీ కన్వీనర్ సురేందర్, అంజిలప్ప, రాజు, నారాయణ, హనుమంతు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ఘనంగా జ్యోతిబాపూలే జయంతి వేడుకలు

**వెల్దండ ఏప్రిల్ 11, మన సాక్షి:**



వెల్దండ మండల కేంద్రంలోని అంబేద్కర్ కమిటీ హాల్లో మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలు శనివారం వెల్దండ గ్రామ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు అనిల్, ముదిగొండ రమేష్, మాడుగుల శంకరయ్యలు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా యూత్ సభ్యులు మాట్లాడుతూ.. ఎందరో మహనీయుల పోరాట ఫలితంగా అన్ని హక్కులు సాధించుకోగలిగామని, ఆ మహనీయుల్లో మహాత్మ జ్యోతిరావు పూలే ఆదర్శప్రాయుడని పేర్కొన్నారు. సమాజంలో అంటరానితనం, కుల వివక్షను రూపుమాపణలతో పాటు మహిళా విద్యను ప్రోత్సహించిన మహనీయుడు జ్యోతిబాపూలే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు శేఖర్, గెల్యయ్య, జంగిలి ఆనంద్, పిల్లి దేవేందర్, దాసరి రాము, శ్రీను, దాసరి శివప్రసాద్, ఎండి సమీర్ బాబా, రాజు, బిట్టి సైదులు,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# దీప్తి శ్రీనగర్‌లో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి చర్యలు

**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 11,మన సాక్షి:**



ప్రజలకు ఇబ్బందులు లేకుండా ట్రాఫిక్ రహిత వాతావరణం కల్పిస్తామని ఎమ్మెల్యే గాంధీ అన్నారు. శనివారం చందానగర్ డివిజన్ పరిధిలోని దీప్తి శ్రీ నగర్‌లో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అధికారులతో కలిసి పరిశీలించారు. సందర్భంగా రోడ్డు విస్తరణ, ఆక్రమణల తొలగింపు, ట్రాఫిక్ నియంత్రణ చర్యలు తీసుకుంటామని తెలిపారు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు, పాఠశాలలు కళాశాలలకు వెళ్లే విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారస్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ట్రాఫిక్ సమస్యను పూర్తిగా నివారించేందుకు చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. రోడ్డు విభజనలు ఏర్పాటు చేయడం, ఆక్రమణలను కఠినంగా తొలగించడం వంటి చర్యలు చేపడతామని తెలిపారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా ట్రాఫిక్ రహిత వాతావరణం కల్పిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు నార్నె శ్రీనివాసరావు , ఉప్పలపాటి శ్రీకాంత్, సీనియర్ రఘునాథ్ రెడ్డి , ట్రాఫిక్ విభాగం అధికారులతో నాయకులు ప్రసాద్,అక్బర్ ఖాన్, సాజిద్,నరేందర్ బల్లా, ప్రసాద్ కాలనీ వాసులు సీతారామయ్య, పూర్ణచంద్రరావు ,చంద్రశేఖర్ ,రామారావు,నారాయణ, కార్యకర్తలు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పనులు ప్రారంభం

**కొడంగల్,ఏప్రిల్ 11,మన సాక్షి:**




కొడంగల్ నియోజకవర్గం దౌల్తాబాద్ మండలం లోని ప్రతి గ్రామపంచాయతీ నుంచి కనీసం 100 నుంచి 150 మంది కూలీలు పనులలో పాల్గొనే లక్ష్యంగా పెట్టుకున్నట్లుగా అధికారులు తెలిపారు. ప్రస్తుతం పనులు ప్రారంభమైన తొలి రోజే 520 మంది కూలీలు హాజరై పనుల్లో పాల్గొనడం గమనార్హమని, రాబోయే రోజుల్లో ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. నియోజకవర్గం వ్యాప్తంగా చెరువుల పునరుద్ధారణ , మట్టి తవ్వకం ,కాలువలు ,శుభ్రత భూ సంస్కరణ వంటి పనులు వేగంగా చేపడుతున్నారు. ఈ పనులు పూర్తయితే రైతులకు వ్యవసాయానికి మేలు జరుగుతుందని , అదే కాకుండా భూగర్భ జలాలు పెరుగుతుందని అన్నారు. కూలీలకు ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం రోజుకు రూ.307 వేతనం చెల్లిస్తుందని అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రోగ్రాం ఆఫీసర్ అంజయ్య, లొట్టిగుండ తండా సర్పంచ్ చందర్ నాయ క్, ఉప సర్పంచ్ రాజు నాయక్, మాజీ సర్పంచ్ పాండు నాయక్, మాజీ ఎంపిటిసి మోతిలాల్ నాయక్, వార్డ్ మెంబర్ బాలు నాయక్, గణేష్, పరశు రాం, చాంది బాయ్ జ్యోతి బాయి, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్‌ఎఫ్,కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ



**గరిడేపల్లి,ఏప్రిల్ 11,మన సాక్షి:**

గరిడేపల్లి మండల పరిధిలోని శనివారం,శీతల తండా గ్రామంలో సర్పంచ్ గుగులోతు లక్పతి ఆధ్వర్యంలో సీఎంఆర్‌ఎఫ్ 1,30,000 చెక్కులను పంపిణీ చేశారు. లబ్ధిదారులు, గుగులోతు జానీయా గుగులోతు అంబాలి గుగులోతు రంజిత్ భూక్య పాప మరియు కళ్యాణ లక్ష్మి చెక్కులను గూగుల్లో సునీత భర్త కృష్ణ మరియు గుగులోతు సునీత భర్త బాలు గుగులోతు కాంత భర్త బాలు విజయ భర్త రవి గుగులోతు హనీమీ భర్త కమల గుగులోతు, సక్కుబాయి భర్త చిన్న లచ్చిరాం గుగులోతు బుల్ల భర్త బాలు ఏడులక్షల రూపాయల చెక్కులను అందజేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో భాగంగా గ్రామ సర్పంచ్ గుగులోతు లక్పతి గ్రామ పార్టీ అధ్యక్షుడు గూగుల్ వెంకటేశ్వర్లు,ఉప సర్పంచ్ శౌరి, వార్డు మెంబర్ కృష్ణనాయక్, గ్రామ పెద్దలు మిట్ట నాయక్ కృష్ణ నాయక్ తావూరియా గూగుల్ లచ్చిరా పాల్గొన్నారు.

# రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది..!

**- వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి**



**సూర్యాపేట రూరల్,ఏప్రిల్ 11, మన సాక్షి:**

రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. శనివారం సూర్యాపేట మండల పరిధిలోని ఇమాంపేట, లక్ష్మీ తండా, బాలెంల, కేసారం ఐకెపి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐకెపి సెంటర్లను తీసుకువచ్చిందే కాంగ్రెస్ ప్రభుత్వం అని ఆనాటి ముఖ్యమంత్రి దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి దివంగత నేత మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డిలు ఆనాటి మంత్రివర్గంలో చర్చించి ఐకెపి సెంటర్లను అమల్లోకి తీసుకొచ్చారు. ఈ ఘనత వారికి కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందని ఆయన అన్నారు. రైతులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి మద్దతు ధర పొందాలి అని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా ఇబ్బందులు ఉంటే రైతులు తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు నగిరే నాగేశ్వరి నాగరాజు, లూనావత్ విష్ణు నాయక్, గాలి సుమతి నగేష్, రేఖ రమణ సతీష్, ఏపిఎం మైసయ్య, సీసీలు, విజయ భాను, యాదగిరి, వివోలు, సంఘ బంధం సభ్యులు రైతులు తదితరులు పాల్గొన్నారు..

# యూరో కిడ్స్ స్కూల్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే



**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 11,మన సాక్షి:**

గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నల్లగండ్లలో నూతనంగా ఏర్పాటు చేసిన యూరో కిడ్స్ ప్రీ స్కూల్ ను మాజీ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు, స్కూల్ డైరెక్టర్ ఎర్రపురెడ్డి దీపిక, టి.ఎస్.ఆర్ గ్రూప్ చైర్మన్ తెల్లాపురం శ్రీనివాస్ రాజ్ ముదిరాజ్ లతో కలిసి ఎమ్మెల్యే గాంధీ ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందించి వారిని భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాలని సూచించారు. చిన్నప్పటి నుంచే సంస్కృతి, సంప్రదాయాలను నేర్పడం ద్వారా వారు మంచి వ్యక్తులుగా ఎదిగి సమాజాభివృద్ధికి తోడ్పడతారని పేర్కొన్నారు. అలాగే చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించేలా విద్యార్థులను ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కరుణాకర్ రెడ్డి బాలరాజు ముదిరాజ్ ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి

**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 11,మన సాక్షి:**




మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకొని ఆల్విన్ కాలనీ డివిజన్ పటేల్ కుంట పార్క్ వద్ద బీజేపీ ఆధ్వర్యంలో నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇంచార్జి రవికుమార్ యాదవ్ పాల్గొని, పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.?ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూలే భారతదేశంలో సామాజిక సమానత్వానికి పునాది వేసిన గొప్ప మహనీయుడని కొనియాడారు.?ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు రామరాజు, కేశవులు, నర్సింగ్ యాదవ్, మణి భూషణ్, కృష్ణంరాజు,సందీప్ గౌడ్, కమలాకర్ రెడ్డి, భూపాల్ రెడ్డి, బాలు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో పాస్టర్ రాజు మృతి

**గరిడేపల్లి,ఏప్రిల్ 11,మన సాక్షి:**



రోడ్డు ప్రమాదంలో పాస్టర్ రాజు మృతి చెందిన సంఘటన గరిడేపల్లి మండలం సర్వారం గ్రామం శివారులో శనివారం ఉదయం జరిగింది గ్రామస్తులు, తెలిపిన వివరాల ప్రకారం చిలుకూరు మండలం చెన్నారి గూడెం గ్రామానికి చెందిన పాస్టర్ మాతంగి రాజు(45) యూనికాన్ టు వీలర్ బైక్ పై (టీఎస్ 29 కే 7229) లక్ష్మీపురం నుండి కిత వారి గూడెం వెళుతుండగా (టీఎస్ 29 టి ఏ 8679) నెంబర్ గలగడ్డి కట్టే టాక్టర్ అతి వేగంతో వచ్చి స్కూటర్ను ఢీకొట్టడంటి పది మీటర్ల దూరం ఈడ్చుకేల్లడంతో , పాస్టర్ రాజు స్థానిక ప్రజలు సమాచారనీయగా 108 లో హుజూర్నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గం మధ్యలో మృతిచెందారు రాజుకు భార్య ఒక కూతురు ఉన్నారు. గరిడేపల్లి పాస్టర్ల సంఘం వారి కుటుంబానికి సంతాపం తెలియజేశారు.

# జ్యోతిరావు పూలే 199వ జయంతి

**తుంగతుర్తి,ఏప్రిల్ 11, మన సాక్షి:**



తుంగతుర్తి మండల పరిధిలోని జ్యోతిరావు పూలే విగ్రహాలకు పూలమాలవేసి 199వ జయంతిని ఘనంగా జరుపుకున్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శాసనసభ్యులు మందుల సామెల్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ప్రజలకు హక్కులు కల్పించి మహిళలకు విద్యాబోధన కల్పించిన ఘనత మహాత్మ జ్యోతిరావు పూలే అని కొనియాడారు. వారి విగ్రహాలకు పూలమాలవేసి నివాళులు అర్పించారు. అదేవిధంగా సమాజంలోని అసమానతలు తొలగించి మహిళలకు ప్రత్యేకంగా విద్య ఆవశ్యకతను తెలిపిన మహోన్నత మూర్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి డిసిసి బిమాజీ చైర్మన్ గుడిపాటి సైదులు తుంగతుర్తి పట్టణ సర్పంచ్ మండపాక సాయిబాబా. గ్రామ శాఖ అధ్యక్షుడు రాంబాబు పలు గ్రామాల సర్పంచులు మాజీ ఎంపీటీసీలు ఎన్ ఎస్ యు ఐ యువజన సంఘాలు మహిళా సంఘాలు పలువురు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పూలే ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకోవాలి



**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 11,మన సాక్షి:**

మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకొని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చందానగర్‌లోని న్యూ గుడ్ షెపర్డ్ డెఫ్,డమ్ స్కూల్‌లో ఘనంగా వేడుకలు నిర్వహించారు. సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం విద్యార్థులకు పండ్లు, స్టేషనరీ సామాగ్రిని పంపిణీ చేశారు. సందర్భంగా అసోసియేషన్ కన్వీనర్ రామస్వామి యాదవ్ మాట్లాడుతూ మనుషులు సర్వతోముఖాభివృద్ధి చెందాలంటే విద్య ఒక్కటే మార్గమని నమ్మిన గొప్ప సామాజిక తత్వవేత్త పూలే అని కొనియాడారు. దేశంలో తొలి బాలికా పాఠశాలను స్థాపించడమే కాకుండా, తన భార్య సావిత్రిబాయి పూలేను మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా తీర్చిదిద్దిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. బాల్య వివాహాలను వ్యతిరేకిస్తూ, వితంతు వివాహాలను ప్రోత్సహించిన మానవతావాది పూలే అని, ఆయన ఆశయాలే అంబేద్కర్‌కు స్ఫూర్తినిచ్చాయని గుర్తుచేశారు. నేటి యువత పూలే దంపతుల జీవితాలను ఆదర్శంగా తీసుకుని బహుజనుల అభివృద్ధికి కృషి చేయడమే వారికి మనం ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు మెర్సీ, శోభ, అసోసియేషన్ సభ్యులు మల్లేష్, కొక్కుల జనార్ధన్, అమ్మయ్య చౌదరి, శివరామకృష్ణ, చంద్రశేఖర్, సింగారయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ వేం నరేందర్ రెడ్డికి అభినందనలు..!




**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 11,మన సాక్షి:**

రాజ్యసభ సభ్యుడిగా ఎంపికైన వేం నరేందర్ రెడ్డిని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు ఘనంగా అభినందించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అత్యంత సన్నిహితులు, ప్రజా ప్రభుత్వ సలహాదారుగా సేవలు అందిస్తున్న నరేందర్ రెడ్డిని అధిష్టానం పెద్దల సభకు పంపడంపై పార్టీ శ్రేణుల్లో హర్షం వ్యక్తమవుతోంది. క్రమంలో ఆయన ఏర్పాటు చేసిన అభినందన సమావేశానికి శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు అనిల్ కుమార్ యాదవ్, టీపీసీసీ కార్యదర్శి సామల్ కార్తీక్ హాజరై శుభాకాంక్షలు తెలిపారు.?ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వేం నరేందర్ రెడ్డి అనుభవం దేశ రాజధాని ఢిల్లీలో మరియు పెద్దల సభలో రాష్ట్ర సమస్యల పరిష్కారానికి, అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.?ఈ కార్యక్రమంలో నియోజకవర్గ స్థాయి ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని నరేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు.

# పూలే జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి

**నారాయణపేట టౌన్,ఏప్రిల్ 11, మన సాక్షి :**



మహాత్మ జ్యోతి రావు పూలే జీవితాన్ని ఆదర్శంగా ఆదర్శంగా తీసుకోవాలని నారాయణపేట మండలం జాజాపూర్ ఉన్నత పాఠశాల ఎచ్ ఎం.భారతీ అన్నారు. శనివారం పాఠశాలలో పూలే జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లు అర్పించారు. అనంతరం భారతి మాట్లాడుతూ పూలే అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేశారని అన్నారు. 1873 సెప్టెంబరు 24న, పులే తన అనుచరులతో కలిసి, దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులను పొందటానికి సత్యశోధక్ సమాజ్ ను ఏర్పాటు చేశాడనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయు మధుసూదన్ రావు, భాను ప్రకాష్, లక్ష్మణ్ , నరసింహ, ప్రతాప్, మంగళ, నిర్మల, శశిరేఖ, శిరీష, శ్రీదేవి, రఘురాం రెడ్డి విద్యార్థులు పాల్గొన్నారు

# ఎర్రవల్లి భూ నిర్వాసితుల దీక్షకు జేఏసీ మద్దతు

**వెల్దండ,ఏప్రిల్ 11,మన సాక్షి:**



డిండి ఎత్తిపోతలలో ఎర్రవల్లి, తండాలు ముంపుకు వ్యతిరేకంగా భూ నిర్వాసితులు చేస్తున్న రీలే నిరహార దీక్షలు 131వ రోజుకు చేరాయి. శనివారం దీక్షా శిబిరానికి సంగీభవంగా పాలమూరు అధ్యయన వేదిక కన్వీనర్ రాఘవా చారి , ఉమ్మడి పాలమూరు ఉద్యమ జేఏసీ చైర్మెన్ రాజేందర్ రెడ్డి మరియు అడ్వకెట్లు, వివిధ సామాజిక ఉద్యమ నాయకులు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా రాఘవా చారి మాట్లాడుతూ.. ఎర్రవల్లి భూ నిర్వాసితులు చేస్తున్న పోరాటం గొప్పది అని, ఇలాగే న్యాయం జరిగే వరకు పోరాడాలి అన్నారు. వెంటనే ఉమ్మడి పాలమూరు జిల్లాకు నష్టం వాటిల్లే డిండి ఎత్తిపోతల పథకాన్ని రద్దు చేయాలి. లేదంటే పెద్ద ఎత్తున ఉద్యమిస్తాం అని హెచ్చరించారు . ఈ కార్యక్రమంలో భూ నిర్వాసితులు ఏకుల ప్రకాష్ , సాయి, కుమార్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉషారుపల్లి నుండి సికింద్రాబాద్ వరకు బస్సు సౌకర్యం

**మేడ్చల్, ఏప్రిల్ 11,మన సాక్షి :**



మేడ్చల్ జిల్లా మూడుచింతలపల్లి మున్సిపల్ పరిధి ఉషారుపల్లి నుండి సికింద్రాబాద్ వరకు నూతనంగా సర్వీస్ నెంబర్ 120 బస్సును మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు దోసకాయల వెంకటేశం కృషితో తన ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభించారు. ఈ బస్సు సర్వీస్ ద్వారా ఉషారుపల్లి గ్రామ ప్రజలకు సికింద్రాబాద్ వరకు సౌకర్యవంతమైన రవాణా అందుబాటులోకి వచ్చింది. ముఖ్యంగా ఉద్యోగులు, విద్యార్థులకు ఈ సేవ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలు జిల్లా ఆర్టిఏ సభ్యుడు భీమిడి జైపాల్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ సెక్రటరీ విష్ణు గౌడ్ 8, 9, 10, 21,వ వార్డుల కౌన్సిలర్లు దోసకాయల లత, శ్రీలత వెంకట్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, లత భూపాల్, కాంగ్రెస్ నాయకులు నల్ల ప్రభాకర్ రెడ్డి, తుంకి వెంకటేశం, పెద్దిరెడ్డి వెంకటరెడ్డి, కొండల్ రెడ్డి, నాగిరెడ్డి, పెంటారెడ్డి నారాయణ రెడ్డి, ఆనంద్ రెడ్డి తదితర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

**నాచారం,ఏప్రిల్ 11,మన సాక్షి:**



తెలంగాణ ప్రభుత్వం విద్యా, వైద్య రంగానికి పెద్దపీట వేస్తుందని టిఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు జంపాల రాజేష్ పేర్కొన్నారు. తెలంగాణ స్టూడెంట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ఓయూ ఆర్ట్స్ కాలేజ్ వద్ద ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా టిఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు జంపాల రాజేష్ మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనకు విశేష కృషి చేశారని గుర్తు చేశారు. దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులు కల్పించడం, మహిళల అభ్యున్నతి కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం పూలే జీవిత చరిత్రను పాఠ్యపుస్తకాలను ముద్రించాలని పూల విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై నెలకొల్పాలని జంపాల రాజేష్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రంగ సాయి బట్టు, సదానందం, టీ. వెంకట్, గణేష్, శివ, కళ్యాణ్, బాలు,సతీష్, బచ్చన్న, తులసి దాస్, బారా శ్రీను,విజయ్, వేలాద్రి, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# మైనర్ డ్రైవింగ్ పై కఠిన చర్యలు

**రామసముద్రం,ఏప్రిల్ 11,మన సాక్షి:**



అన్నమయ్య జిల్లా రామసముద్రం మండలంకు బదిలీ పై వచ్చిన ఎస్సై హృషికేశవరెడ్డి పోలీస్ స్టేషన్ లో శనివారం ఆయన ట్రాఫిక్, సైబర్ నేరాలు పై మాట్లాడుతూ మండలంలో ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని, ముఖ్యంగా మైనర్లు వాహనాలు నడపడం పూర్తిగా నిషేధమన్నారు. మండలంలో రోడ్డు ప్రమాదా లను నివారించేందుకు పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతుందని, మైనర్ డ్రైవింగ్ విషయంలో చట్టం కఠినంగా వ్యవహరిస్తుందని, మైనర్ లు వాహనం నడిపితే తల్లి దండ్రులు లేదా సంరక్షకులు బాధ్యులుగా పరిగినించబడుతారని,ద్విచక్ర వాహనదారులు ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి రోడ్డు పైకి రావాలన్నారు, మద్యం సేవించి వాహనం నడపటం నేరమని, ప్రజలు తమ భద్రతను ద్రుష్టిలో ఉంచుకుని ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, ముఖ్యంగా యువత మైనర్ లు అతివేగం డ్రైవింగ్ చేయరాదని,ఏదైనా జరగరాని నష్టం జరిగితే మీ తల్లి దండ్రులను క్షోభ పెట్టకండన్నారు.హెల్మెట్ ధరించండి మీ ప్రాణాలను కాపాడుకోండని ఎస్సై హృషి కేశవరెడ్డి పిలుపునిచ్చారు. ఆలాగే సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడకండి, వారి మాటలకు మోసపోకండి మీకు లాటరీలో మీకు డబ్బులు పడ్డాయని మీ ఓటిపి చెప్పండి అని కాల్ చేస్తారని మీరు మీ ఓటిపి నెంబర్ చెప్పకండి వారు కాల్ చేయగానే మేము మీపై పోలీస్ లకు కంప్లీట్ చేస్తామని చెప్పండి అప్పుడు మీఫోన్ నెంబర్ బ్లాక్ చేస్తారన్నారు. గ్రామాల్లో చిన్న చిన్న విషయాలకు గొడవలు పడకండి ఏవైనా సమస్యలు ఉంటే మాకు తెలియజేయండి ఏళ్లప్పుడూ మీకు మాపోలీస్ లు అందుబాటులో ఉంటారన్నారు.ఈ సమావేశంలో ఎస్సై హృషికేశవరెడ్డి,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సమానత్వం కోసం పోరాడిన తత్వవేత్త జ్యోతిరావు పూలే

**కంగ్టి, ఏప్రిల్ 11,మన సాక్షి :**



మనుషులంతా అన్ని రంగాల్లో సమానత్వంతో జీవించాలని, ఆధిపత్య విధానాలకు వ్యతిరేకంగా పోరాటం చేస్తూ తన జీవితాన్ని ధారపోసిన భారతీయ సామాజిక తత్వవేత్త, బడుగు,బలహీన వర్గాల ఆశా జ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలే అని,పూలే ఆశయాలు,కార్యాచరణ నేటికీ స్ఫూర్తిదాయకమని సర్పంచ్ సుగుణ మల్లారెడ్డి అన్నారు. శనివారం కంగ్టి మండల తడ్కల్ గ్రామంలో అంబేద్కర్ విగ్రహం వద్ద మహాత్మా జ్యోతిబా పూలే 200వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పూలే చిత్రపటానికి సర్పంచ్ సుగుణ మల్లారెడ్డి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సామాజిక దార్శనికుడుగా,సంఘసంస్కర్తగా, వర్ణ వివక్ష వ్యతిరేక పోరాటానికి బాటలు వేసిన మహనీయుడు పూలే అన్నారు.వివక్షలేని సమానత్వ సమాజం కోసం జీవితాంతం శ్రమించిన గొప్ప సామాజిక తత్వవేత్త జ్యోతిబా పూలే అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు జైపాల్,భూమయ్య, అంజి, డేవిడ్,సాయిలు,గంగారాం, జబ్గి మారుతి, సంజు, ప్రకాష్, శ్రీపతి, మచ్చేందర్, జగన్, జ్ఞానేశ్వర్, అంబాదాస్, ఉప సర్పంచ్ సమీర్, వివిధ గ్రామాల సర్పంచులు, మాజీ సర్పంచు ,గ్రామ పెద్దలు యువజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీచౌడేశ్వరిమాత కుంభోత్సవ కరపత్రాలు విడుదల

**నారాయణపేట టౌన్, ఏప్రిల్ 11, మన సాక్షి :**



నారాయణపేట మండలంలోని జాజాపూర్ గ్రామంలోని శ్రీచౌడేశ్వరి దేవాలయం దేవాంగ సమాజం ఆధ్వర్యంలో లోక కళ్యా ణార్థం శ్రీ చౌడేశ్వరి మాతకు కుంభోత్సవ వేడుకలను పురస్కరించుకుని శనివారం నిర్వాహకులు కరపత్రాలు విడుదల చేశారు. ఈ సంద ర్భంగా నిర్వాహకులు మాట్లా డుతూ ఈనెల 26 ఆదివారం నూతన మహాగణపతి ప్రతిష్టాపన, 27న సోమ వారం సామూహిక కుంకు మార్చన, కలశ ఊరేగింపు 28న మంగళవారం కుంభోత్సవ కార్యక్రమం పురందరులచే విశేష కార్యక్రమం అన్న ప్రసాద వితరణ భజన జాగరణ కార్యక్రమాలు నిర్వ హిస్తున్నామని తెలిపారు. వేడుకలకు దేవాంగ సమాజం సభ్యులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని చౌడేశ్వరి దేవి అమ్మవారి కృపాకటాక్షములకు పాత్రులు కావాలని కోరారు.

# డిఫెన్స్ డ్రైవింగ్ పాటిస్తే,రోడ్డు ప్రమాదాలు నివారించవచ్చు..!

**నారాయణపేట టౌన్, ఏప్రిల్ 11, మన సాక్షి :**




రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి ప్రతి వాహనదారు తప్పనిసరిగా డిఫెన్స్ డ్రైవింగ్ విధానాన్ని అలవాటు చేసుకోవాలని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ సూచించారు. డిఫెన్స్ డ్రైవింగ్ అంటే మన తప్పు కాకపోయినా ఇతరుల తప్పులను ముందుగానే అంచనా వేసి జాగ్రత్తగా వాహనం నడపడం రోడ్డు ప్రమాదాలు నివారించడానికి ఇది చాలా ముఖ్యమైన నైపుణ్యమని ఇది ప్రతి డ్రైవర్ కలిగి ఉండాలని తెలిపారు.అరయివ్, అలైవ్ కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా వారం రోజుల పాటు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమాలలో భాగంగా గ్రామాలు, పాఠశాలలు,కళాశాలలు,యువజన సంఘాలు మరియు గ్రామ సభలలో డిఫెన్స్ డ్రైవింగ్ పై విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నామని మరియు కమిటీలు ఏర్పాటు చేసి నిరంతరం రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు, అందుకు ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని ఎస్పీ తెలిపారు.వాహనం నడిపేటప్పుడు ఎప్పుడూ అప్రమత్తంగా ఉండాలి.ముందున్న వాహ నంతో సురక్షిత దూరం పాటించాలి వేగాన్ని నియంత్రణలో ఉంచాలి మద్యం సేవించి వాహనం నడపకూడదు మొబైల్ ఫోన్ ఉపయోగించకుండా డ్రైవింగ్ చేయాలనీ, ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలనీ అన్నారు. రోడ్డు ప్రమా దాలలో ఎక్కువగా యువతే ప్రాణాలు కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.యువత బాధ్యతాయుతంగా వాహనాలు నడపాలని కోరారు. జిల్లాలో రోడ్డు ప్రమాదా లను పూర్తిగా నివారించాలంటే ప్రజల సహకారం అత్యంత అవసరమని అన్నారు, ప్రతి ఒక్కరూ స్వీయ భద్రతతో పాటు ఇతరుల భద్రతను కూడా దృష్టిలో పెట్టుకుని డ్రైవింగ్ చేయాలని సూచించారు.

# ఏటుగడ్డ ఆంజనేయస్వామి వారికి ప్రత్యేక పూజలు

**రామసముద్రం ఏప్రిల్ 11, మన సాక్షి:**



అన్నమయ్య జిల్లా రామసముద్రం మండల కేంద్రంలోని విద్యుత్ సబ్ స్టేషన్ ఎదురుగా ఏటుగడ్డలో కొలువైన అతిపురాతన శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో శనివారం ఆలయ పూజారి హరిప్రసాద్ ఘనంగా పూజలు నిర్వహించారు. ఉదయం ఆలయ శుద్ధి చేసి స్వామివారికి జలభిషేకం పన్నీరు,గంధం, పాలు, పెరుగు లతో పంచామృతాభిషేకాలు, తమలపాకులహారం, పలురకాల పుష్పాలతో స్వామి వారిని అలంకరణ చేసి స్వామివారికి మంగళ హారతులు పట్టి భక్తులకు స్వామి వారిని దర్శనంకల్పించి, స్వామిని దర్శించుకున్న భక్తులకు ఆలయ అర్చకులు హరిప్రసాద్ స్వామి తీర్థ ప్రసాధాలు అందజేశారు.

## మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతి



**రామసముద్రం,ఏప్రిల్ 11,మన సాక్షి:**

అన్నమయ్య జిల్లా రామసముద్రం మండలం పెద్దకురప్పల్లె గ్రామ పంచాయతీ మట్లవారి పల్లె జడ్పీహైస్కూల్ లో శనివారం హెచ్ ఎం వెంకటరమణనాయుడు, ఉపాధ్యాయులు ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతి రావు పూలే 199వ జయంతి ని విద్యార్థులు మహాత్ముడికి నివాళు లర్పించారు. ఉదయం హెచ్ ఎం వెంకటరమణనాయుడు ఉపాధ్యాయులు రెడ్డిశేఖర్,ఎం వి రమణ, పి. కృష్ణమూర్తి, సుమలత, ఎం. మీన, సి ఆర్ పి సందూరి దామోదర్ జ్యోతి రావుపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి కొబ్బరికాయలు కొట్టి ఘనంగా నివాళు లర్పించారు.ఉపాధ్యాయులు మాట్లాడుతూ జ్యోతి రావు పూలే మహిళల విద్యకోసం తొలిపాఠశాలను స్థాపించారని వితంతువులకు ఆశ్రయాలు కల్పించి వారి జీవితాలను వెలుగునింపారని, వితంతు పునర్వివాహాలు ప్రోత్సహించారని, కులాంతర వివాహాలకు మద్దతు ఇచ్చారని, విధవరాలకు సంరక్షణ అందించారని, సత్య శోదక సమాజం స్థాపించి, సమానత్వం కోసం ప్రజలను చైతన్యం చేసి బాల్యవివాహాలను వ్యతిరేకం చేశారని, ప్లేగు సమయంలో స్వయంగా సేవలు చేసి రోగులను ఆదుకుని ఆశ్రయం కల్పించి ప్రజలను కాపాడారని విద్యార్థులకు తెలియజేస్తూ ఘనంగా నివాళులర్పించారు. ఈ మహోన్నత కార్యక్రమంలో పాల్గొన్నా హెచ్ ఎం వెంకటరమణ నాయుడు రెడ్డిశేఖర్, ఎం వి రమణ, కృష్ణమూర్తి,సుమలత, మీనా, సి ఆర్ పి సందూరి దామోదర్ పాఠశాల సిబ్బంది విద్యార్థులు హాజరయ్యారు.

# జ్యోతిరావు పూలే చేసిన కృషి మరువలేనివి



**మేడ్చల్ మల్కాజిగిరి ఏప్రిల్ 11, మన సాక్షి:**

సామాజిక న్యాయం, కుల వ్యవస్థ నిర్మూలనకు మహాత్మ జ్యోతిరావు పూలే విశేష కృషి చేశారని గౌతమ్ నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ పేర్కొన్నారు.మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకొని గౌతమ్ నగర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని బి.ఆర్.ఎస్ పార్టీ శ్రేణులతో మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ మేకల సునీత రామ్ యాదవ్ మాట్లాడుతూ మహిళల విద్యకు ఆయన ఎంతగానో ప్రోత్సహించాలని పేర్కొన్నారు. సమాజంలో కుల వివక్ష అంటరానితనంపై పోరాటం చేసి వెనుకబడిన బడుగు బలహీన వర్గాల హక్కుల కల్పించడంలో ఎనలేని కృషి చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు మేకల రాము యాదవ్, సిద్ధి రాములు, బైరు అనిల్, సీనియర్ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తడ్కల్ లో చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం

**కంగ్టి, ఏప్రిల్ 11, మన సాక్షి :-**




వేసవిలో దాహం తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందయమని ఎలిచల సర్పంచ్ సుగుణ మల్లారెడ్డి అన్నారు. శనివారం కంగ్టి మండల తడ్కల్ గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు చలివేంద్రాన్ని ఏర్పాటు చేయగా సర్పంచ్ సుగుణ మల్లారెడ్డి , అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు పలువురు ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ముందుకు వచ్చిన అంబేద్కర్ యువజన సంఘం సభ్యులను అభినందిస్తున్నట్లు చెప్పారు. చలివేంద్రం ఏర్పాటు చేయడం గొప్ప విషయమని సర్పంచ్ అన్నారు. ప్రజలు చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సమీర్,గైని జైపాల్ , భూమయ్య, అంజి, డేవిడ్, సాయిలు,గంగారాం, జబ్గి మారుతి,సంజు, ప్రకాష్, శ్రీపతి, మచ్చేందర్, జగన్, జ్ఞానేశ్వర్, అంబాదాస్, గ్రామ పెద్దలు, యువజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

**వెల్దండ,ఏప్రిల్ 11,మన సాక్షి :**



వెల్దండ మండల కేంద్రంలోని భారత రాష్ట్ర సమితి పార్టీ మండల అధ్యక్షులు పుట్ట రాంరెడ్డి ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిబాపూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా నాయకులంతా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాంరెడ్డి మాట్లాడుతూ.. సమాజం విద్య ద్వారానే అభివృద్ధి చెందుతుందని భావించి నిరుపేదలకు,మహిళలకు ఉచిత విద్యను అందించిన దార్శనికులు మహాత్మా జ్యోతిరావు పూలే అని ఆయన సేవలను కొనియాడారు. నాయకులు మాట్లాడుతూ.. జ్యోతిరావు పూలే ఆశయ సాధనకు కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమం బీఆర్ఎస్ పార్టీ నూతన కార్యవర్గం, నాయకులు గుద్దేటి ప్రభాకర్, పోలే అశోక్, నాగులు, హనుమంతు నాయక్, లింగం, గండికోట రాజు, జంగిలి నిరంజన్, ఏకుల శ్రీను, జంగిలి ప్రవీణ్, పిల్లి దేవేందర్, నారాయణ, జగన్,వివిధ గ్రామాల పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దేశ రక్షణకు,సామాజిక సామరస్యానికి పునాది..!

**కరీంనగర్ ఏప్రిల్ 11,మన సాక్షి :**




హిందువుల ఐక్యత , జాతీయ సమైక్యతకు, దేశ రక్షణకు, సామాజిక సామరస్యానికి పునాది లాంటిదని ఆర్ఎస్ఎస్ విభాగ్ కార్యవాహ పాక సత్యనారాయణ జి అన్నారు. తిమ్మాపూర్ ఖండ పర్లపల్లి ఉప మండలం, శ్రీ సీతారామ లక్ష్మీ నరసింహ స్వామి ఉత్సవ సమితి ఆధ్వర్యంలో శనివారం రోజున నల్లగొండలో హిందూ సమ్మేళనం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ప్రధాన వక్తగా హాజరైన ఆయన మాట్లాడుతూ హిందువుల ఐక్యత అనేది సనాతన ధర్మ పరిరక్షణకు, సామాజిక బలపరిస్థితికి అత్యంత ఆవశ్యకమన్నారు.కుల,ప్రాంతీయ విభేదాలను విస్మరించి, హిందువులందరూ ఒకే కుటుంబం గా భావించి, హిందూ ధర్మం , ఆధ్యాత్మిక విలువలు, సంస్కృతిని కాపాడుకోవడం ద్వారా ఐక్యత సాధ్యమవుతుందన్నారు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఏర్పడి 100 సంవత్సరాల అవుతుందని, వందేళ్లు ఆర్ఎస్ఎస్ నిరంతరం దేశ హితం, మాతృభూమి సేవ కోసం , హిందూ సంస్కృతి సాంప్రదాయాల పరిరక్షణ కోసమే పనిచేసిందన్నారు.వందేళ్ళ ఉత్సవాలలో భాగంగా నేడు పంచ పరివర్తన్ దిశలో సమాజంలోకి వెళ్లే ప్రయత్నం చేసిందన్నారు. సామాజిక సమరత, మన సంస్కృతి సాంప్రదాయాలు, పర్యావరణ పరిరక్షణ, కుటుంబ ప్రబోధన్, పౌర నియమావళి అంశాలను ప్రజల్లోకి బలంగా తీసుకు వెళ్లేలా నేడు సంఘం పనిచేస్తుందన్నారు.జిల్లా సామాజిక సమరత మహిళా సహ ప్రముక్ తిపర్తి రమాదేవి, వేద పండితులు, పురోహితులు ఊరుమడ్ల శ్రీనివాస శర్మ,, సంకసానంద సరస్వతి స్వామి జీ లు మాట్లాడుతూ సనాతన ధర్మం, సంస్కృతి సాంప్రదాయాల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. దేశభక్తి, జాతీయభావం పెంపొందించుకోవాలని సూచించారు. విదేశీ ప్రభావాలను ఎదుర్కొనేందుకు సమాజంలో ఐక్యత అత్యంత అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ ఆర్థో వైద్యులు శ్రీనివాస్ , సామాజిక సమరత తెలంగాణ ప్రాంత కార్యదర్శి పుల్లూరి రామారావు ఖండ కర్యవహ కుమార్, ఖండ కార్యకారిణి,ఉప మండల ప్రముఖులు, మర్క హరికృష్ణగౌడ్ , డి. ప్రదీప్ , ఉత్సవ సమితి బాధ్యులు లతోపాటు వివిధ గ్రామాల ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ జయంతి..కొట్ర ప్రీమియర్ లీగ్

**వెల్దండ,ఏప్రిల్ 11,మన సాక్షి:**




నాగర్ కర్నూలు జిల్లా వెల్దండ మండల పరిధిలోని కొట్ర గ్రామంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా శనివారం కుట్ర ప్రీమియర్ లీగ్-8 ని గ్రామ సర్పంచ్ శాంపూరి శారదా చెన్నయ్య ఘనంగా ప్రారంభించారు.ప్రతి సంవత్సరం అంబేద్కర్ జయంతి సందర్భంగా గ్రామంలో క్రికెట్ నిర్వహిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలని, గ్రామీణ క్రీడాకారులు క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబరచాలన్నారు. క్రీడల్లో గెలుపోటములను సమానంగా స్వీకరించి క్రీడా స్ఫూర్తిని కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సేవా సమితి అధ్యక్షులు పొనుగోటి రవీందర్రావు, యూత్ కాంగ్రెస్ నాయకులు కడారి శ్రీనివాస్ యాదవ్,టోర్నమెంట్ నిర్వాహకులు ప్రశాంత్, అంజి, అశోక్, క్రీడాకారులు పర్వతాలు, మల్లేష్, పరమేష్, మధు, చంటి, అంజి, సందీప్, పరమేశ్వర్, రాజేష్, సిద్ధార్థ మౌర్య, పోలమోని ప్రవీణ్, రవి, చందు, అరవిందు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి

**గోదావరిఖని,ఏప్రిల్ 11,మన సాక్షి:**



మహాత్మ జ్యోతిరావు పూలే 199 జయంతి వేడుకలు నగరంలో ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి ముఖ్య అతిథిగా మాట్లాడారు. భారతదేశంలో సామాజిక సంస్కరణలకు పునాది వేసిన మహానుభావుడు జ్యోతిరావు పూలే అని టే తెలిపారు. మహిళా సాధికారత, బాలికల విద్య సామాజిక న్యాయం కోసం ఆయన చూపిన మార్గాన్ని ప్రతి ఒక్కరు అనుసరించాలని పేర్కొన్నారు. అంతకు ముందు మక్కాన్సింగ్ సేవా సమితి అధ్యక్షురాలు మనాలి ఠాగూర్, మేయర్ మహంకాళి స్వామి లు జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్, కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు, పలు సంఘాల నాయకులు,కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా జ్యోతి రావు పూలే 199వ జయంతి..!

**మిర్యాలగూడ, ఏప్రిల్ 11, మన సాక్షి :**



అణగారిన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతి రావు పూలే 199వ జయంతిని శనివారం మిర్యాలగూడ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ఆయన విగ్రహానికి ఎమ్మెల్సీ శంకర్ నాయక్ పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా శంకర్ నాయక్ మాట్లాడుతూ.. భారతదేశంలో సమూల మార్పులు తీసుకొచ్చి సమసమాజ స్థాపన కోసం కుల నిర్మూలన, ప్రతి ఒక్కరికి విద్య అవకాశాలు, కుల మత భేదం లేకుండా చదువుకోవాలన్న ఏకైక లక్ష్యంతో మొట్టమొదటగా తన భార్యను సావిత్రిబాయి పూలేకు చదువు చెప్పించి భారతదేశంలోనే మొట్టమొదటి ఉపాధ్యాయులుగా తీర్చిదిద్దిన మహనీయుడు మహాత్మ జ్యోతిరావు పూలే అన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే ని ఆదర్శంగా తీసుకొని మనందరం కూడా సమ సమాజ స్థాపన కోసం కృషి చేయాలని, కుల మత భేదం లేకుండా ముందుకు సాగాలని వారి ఆశయ సాధన కోసం మనందరం కృషి చేయాలని అన్నారు. విద్య లేని వాడు వివేకం లేని వాడు అవుతాడు అని నమ్మి నేడు మన ప్రభుత్వం కూడా పూలే ఆశయాలకు అనుగుణంగా బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు.ప్రజా ప్రభుత్వం ప్రతి అడుగులోనూ ఆయన స్ఫూర్తి కనిపిస్తుందని తెలియజేసారు.పూలే కన్న కలలను సాకారం చేయడానికి, కుల మత రహిత సమాజాన్ని నిర్మించడానికి మనమంతా ఐక్యంగా కృషి చేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి, మిర్యాలగూడ బ్లాక్ కకాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు, వేములపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు మాలి కాంతరెడ్డి, పట్టణ కాంగ్రెస్ నాయకులు ఉబ్బపల్లి కాశయ్య, ముండ్ల గిరి కాంతయ్య, బొప్పని నాగేష్, దైద సురేష్, వెంకటేశ్వర్లు శ్రీనివాస్, ప్రజాసంఘాల నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆడబిడ్డ పెళ్లికి రూ.50 వేల ఆర్థిక సహాయం

**వెల్దండ,ఏప్రిల్ 11,మన సాక్షి:**



కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మనీలా సంజీవ్ కుమార్ యాదవ్ శనివారం మండలంలోని సిలోనిబండ తండాకు చెందిన ఆడబిడ్డ పెళ్లికి రూ. 50 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. సిలోని బండ తండా కు చెందిన రాత్లావత్ లక్ష్మణ్ నాయక్ కూతురి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయనతోపాటు లింగారెడ్డిపల్లి మాజీ ఉపసర్పంచ్ అలీ భాయ్, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఓపెన్ జిమ్ ప్రారంభించిన ఎమ్మెల్యే గాంధీ..!



**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 11,మన సాక్షి:**

హఫీజ్ పెట్, వ్యాయామం చేస్తేనే ఆరోగ్యంగా ఉంటామని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. శనివారం హఫీజ్ పెట్ డివిజన్ పరిధిలోని ఆర్టీసీ కాలనీలో రూ.25 లక్షల రూపాయల అంచనా వ్యయంతో ఏర్పాటు చేసిన రూపాయల అంచనావ్యయంతో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్, పిల్లల కోసం ఏర్పాటు చేసిన ఆటవిడుపు పరికరాలు ను ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే గాంధీ హాజరై ప్రారంభించారు.సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఆరోగ్యంగా ఉండేందుకే ఓపెన్ జిమ్ లను ఏర్పాటు చేస్తుందని ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి ఒక్కరు తమ దైనందిన జీవితంలో వ్యాయామం నిత్యకృత్తంగా మార్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్ రావు నాయకులు దాత్రి గౌడ్, లక్ష్మారెడ్డి, మిరియాల ప్రీతమ్ ,యాదగిరి, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, కాలనీ వాసులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉపాధి కూలీల సంఖ్యను పెంచేందుకు సర్పంచులు కృషి చేయాలి

**వెల్దండ,ఏప్రిల్ 11,మన సాక్షి:**



వెల్దండ మండలంలోని అందరు సర్పంచులు, ఉప సర్పంచులు ఉపాధి హామీ కూలీల సంఖ్యను పెంచేందుకు కృషి చేయాలని ఎంపీడీవో ఈసం కృష్ణయ్య శనివారం అన్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా నిరుపేద ప్రజలకు పని కల్పించి వారి జీవన ప్రమాణాలను మెరుగు పరుచు నిమిత్తం కృషి చేస్తున్నాయని తెలిపారు . గత సంవత్సరం ఇదే సీజన్ లో ప్రతీ గ్రామం నుండి కూలీలు చెప్పుకోదగ్గ సంఖ్యలో వచ్చారు. కానీ ప్రస్తుతం ఏ ఒక్క గ్రామంలో కూడా 100 మంది కూలీలు పనిలో లేరు. రావడం లేదు,ఇక్కడ గమనించాల్సింది ఏమంటే, గ్రామ స్థాయిలో మేట్లు గానీ, ఫీల్డ్ అసిస్టెంట్స్ గానీ, పంచాయతీ కార్యదర్శులు గానీ అనేక ప్రయత్నాలు చేస్తున్నారు. వారికి తోడు సర్పంచులు కూడా మీకు తెలిసిన వారిని పనికి పంపించే ప్రయత్నం చేస్తే ఎక్కువ మంది కూలీలు పనిలో ఉన్న మండలంగా మన వెల్దండకు జిల్లాలో అలాగే రాష్ట్ర స్థాయిలో మంచి గుర్తింపు తీసుకురావాలని కోరారు. కనుక గ్రామంలోని ప్రజా ప్రతినిధులు సహకారం అందిస్తారని అందరినీ కోరడం జరిగింది.

# గ్రామ అభివృద్ధికి నిరంతర కృషి

**కొల్చారం, ఏప్రిల్ 11,మన సాక్షి:**



మండల కేంద్రమైన కొల్చారంలో మౌలిక వసతుల కల్పనకు గ్రామ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోనున్నట్లు సీనియర్ కాంగ్రెస్ నాయకులు సర్పంచ్ దేవన్న శేఖర్ అన్నారు.శనివారం గ్రామంలో ఉపాధి హామీ నిధులు రూ.ఐదు లక్షలతో చేపట్టిన సిసి రోడ్డు నిర్మాణం పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను సర్పంచ్ గా ఎన్నికైనప్పటి నుండి గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కారం కోసం ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా గ్రామంలో నూతనంగా ఐదు పోరు బావులు తవ్వించడంతో పాటు మరో అయిదు బోరుబావులు ఫ్లెషింగ్ చేయించి త్రాగునీటి సమస్య పరిష్కరించినట్లు తెలిపారు. గ్రామంలో రక్షిత మంచినీటి కుళాయిలకు చెర్ర ను తీసివేస్తే కఠిన చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. వెంటనే చెర్ర లను తీసివేసిన కుళాయిలకు నూతన చర్యలు ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాణి గోపి, వార్డు సభ్యులు కృష్ణ, ఎండుగుల యాదగిరి, సీనియర్ నాయకులు మహేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమంలో విద్యుత్ ఉద్యోగుల కీలక పాత్ర

**నారాయణపేట టౌన్, ఏప్రిల్ 11, మన సాక్షి :**



తెలంగాణ ఉద్యమంలో విద్యుత్ శాఖ ఉద్యోగులు ఉద్యమ సమయంలో కీలకపాత్ర పోషించారని తెలంగాణ జాగృతి నారాయణపేట జిల్లా అధ్యక్షుడు గవినోళ్ళ శ్రీనివాస్ అన్నారు. శనివారం విద్యుత్ శాఖ ఆర్టిజన్ కార్మికుల 4 రోజు సమ్మెకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా గవినోళ్ళ శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం ఓ మొస్తారు కొనసాగుతున్న సమయంలో విద్యుత్ ఉద్యోగులు ఈ ఉద్యమంలో పాల్గొనడంతో కేంద్రానికి తెలంగాణ ఉద్యమం యొక్క ప్రాధాన్యత తెలిసిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యుత్ ఉద్యోగుల పట్ల ప్రతిపక్ష పాత్రలో ఉన్న సమయంలో ఆర్టిజన్ కార్మికులు వెట్టి చాకిరి గురించి ఎక్కువ గా మాట్లాడిన వ్యక్తి ఈ రోజు సి.ఎం .హోదాలో ఉండి వారీ సమస్యలను వెంటనే పరిష్కరించాలని అన్నారు. ఉద్యోగుల సమస్యలు పరిష్కరించ కుంటే రాష్ట్రం అంధకారం అవుతుందని హెచ్చరిం చారు. ఇప్పటికే కేటీపీఎస్ లో గ్రిడ్లు ప్రమాదకర పరిస్థితిలో ఉన్నాయని గవినోళ్లు శ్రీనివాస్ దుయ్యబట్టారు. ప్రభుత్వ యాజమాన్యం విద్యుత్ ఆర్టిజన్ సమస్య లను త్వరగా పరిష్కరించే దిశగా అడుగులు వేయాలని కోరారు. లేనిపక్షంలో ఉద్యమం ఎగిసిపడే అవకాశం ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ ఆర్టిజన్ లక్ష్మీకాంత్, జె. వెంకటేష్, వినోద్, నర్సింలు, రమేష్, అంజి, అమ్రేష్, నర్సింహ, రాఘవేంద్ర గౌడ్, మహమ్మద్ పాషా, తదితరులు పాల్గొన్నారు.

# జ్యోతిబాపూలే అడుగు జాడల్లో నడవాలి

**నారాయణపేట టౌన్, ఏప్రిల్ 11, మన సాక్షి :**



మహాత్మా జ్యోతిబాపూలే అడుగు జాడల్లో మనమంతా నడవాలని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను పిలు పునిచ్చారు. శనివారం జిల్లా కలెక్టరేట్ లోని ప్రజావాణి హాల్ లో జిల్లా వెనుక బడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతి బా పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి బాపూలే చిత్ర పటానికి పూల మాల వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సంవ త్సరం ఏప్రిల్ 11న మహాత్మా జ్యోతిబాపూలె జయంతి వేడుకలు అధికారికంగా ఘనంగా నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. పూలే సామాజిక సంస్కర్తగా, సమానత్వానికి చేసిన సేవ లను స్మరించుకుంటూ ఈ వేడుకలు జరుపుకుంటు న్నామన్నారు.ఈ కార్యక్రమంలో బి సి వెల్ఫేర్ అధికారి అబ్దుల్ ఖలీల్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జయ చంద్రమోహన్, బీసీ వెల్ఫేర్ కార్యాలయ ఉద్యోగులు ముస్తఫా, శివ, పూజారి, వసతి గృహాల వార్డెన్లు రేణుక, మంజుల, నిర్మలా, రాజేశ్వరి, యాదయ్య, రజక సంఘం నాయకులు మడి వాల్ కృష్ణా,వివిధ కుల సంఘాల నాయకులు,బీసీ వెల్ఫేర్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# కోర్టు భవనాల నిర్మాణానికి అనువైన ప్రభుత్వ స్థలం కేటాయించాలి

**ఆమనగల్లు, ఏప్రిల్ 11,మన సాక్షి:**



ఆమనగల్లు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు భవనాల నిర్మాణానికి అనువైన ప్రభుత్వ స్థలం కేటాయించాలని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అందే కార్ యాదిలాల్ స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని కోరారు.శనివారం ఈ మేరకు హైదరాబాదులో ఎమ్మెల్యే కసిరెడ్డిని బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్ గౌడ్ గ్రంథాలయ కార్యదర్శి గణేష్ గౌడ్ లతో కలిసి వినతి పత్రం అందజేశారు. కోర్టుకు సొంతభవనం లేక మండల పరిషత్తు పాత సమావేశం మందిరంలో కొనసాగుతుందని తెలిపారు. కోర్టు భవనాల నిర్మాణానికి పట్టణ సమీపంలో ఐదు ఎకరాల ప్రభుత్వ భూమి కేటాయించాలని వినతి పత్రంలో కోరారు. అందుకు స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి సానుకూలంగా స్పందించినట్లు యాదిలాల్ తెలిపారు.వారం రోజుల్లో స్థలాలను పరిశీలించి కేటాయిస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నట్లు ఆయన చెప్పారు. స్థల కేటాయింపు పూర్తి కాగానే భవనాల నిర్మాణం చేపట్టడం జరుగుతుందని యాదిలాల్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పత్య నాయక్, నాయకులు ఖాదర్ ఖాద్రి,పూసల సత్యం, మహబూబ్ అలీ,లు పాల్గొన్నారు.

# ఎంపీని అవమానించడం అమానుషం

**నారాయణపేట టౌన్, ఏప్రిల్ 11, మన సాక్షి :**

ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలకు ప్రోటోకాల్ పాటించకుండా ఒక మహిళా ఎంపీ డికే అరుణను అవమానించడం అమానుషం అని జిల్లా బిజెపి అధ్యక్షుడు సత్య యాదవ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అమరిచింతలో అమృత్ పథకం నిధులతో జరిగే అభివృద్ధి కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం, మంత్రి వాకిటి శ్రీహరి ప్రోటోకాల్ పాటించక పోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నమన్నారు. ఈ ప్రాంత పార్లమెంట్ సభ్యురాలు గా నారాయణ పేట,ఆత్మకూరు, అమరచింత,మక్తల్ మున్సిపాలిటీలకు ఎంపీ అమృత్ పథకం కింద నిధు లు మంజూరు చేయించడం జరిగిందన్నారు. ప్రోటోకాల్ కి విరుద్ధంగా మహిళా పార్లమెంట్ సభ్యురాలు డి కే అరుణమ్మ కు సమాచారం ఇవ్వకుండా స్థానిక మంత్రి వాకిటి శ్రీహరి శంకుస్థాపనలు చెయ్యడం సిగ్గు చేటు అని అన్నారు.ప్రతి అధికారిక కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులుగా మా ఎంపి అరుణమ్మను, బీజేపీ ప్రజాప్రతినిధులకు తప్పక ఆహ్వానం అందించాలనీ డిమాండ్ చేశారు. అలా కాకుండా ఎంపీ అరుణమ్మ ను అడ్డుకుంటామని ఎవరిని బెదిరిస్తున్నారనీ ప్రశ్నించారు.ఎంపీ అనుక్షణం ఈప్రాంత అభివృద్ధి కోసం తపించే నాయకురాలనీ అన్నారు.మరోసారి ఇలాంటి పరిస్థితి వస్తె ఎక్కడికక్కడ అడ్డుకుం టామని హెచ్చరించారు.

# బడుగు,బలహీన వర్గాల ఆశాజ్యోతి పూలే..!

**మిర్యాలగూడ, ఏప్రిల్ 11, మన సాక్షి:**




బడుగు,బలహీన వర్గాల ఆశాజ్యోతి జోతిబా పూలే అని టీఎస్ ఆగ్రోస్ మాజీ చైర్మన్ తిప్పన విజయసింహా రెడ్డి తెలిపారు. బడుగు, బలహీన వర్గాల ఆత్మ గౌరవం,సమ సమాజ పునర్నిర్మాణం కోసం అహర్నిశలు కృషి చేసిన మహనీయుడు జ్యోతిబా పూలే అని అభివర్ణించారు. మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు నిర్దేశానుసారం జ్యోతిబా పూలే జయంతి సందర్భంగా శనివారం మిర్యాలగూడ పట్టణంలోని రెడ్డి కాలనీలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా తిప్పన విజయసింహా రెడ్డి మాట్లాడారు. అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలన, మహిళోద్ధరణకు కృషి, సమ సమాజ పునర్నిర్మాణం కోసం మొట్టమొదట పునాదులు వేసిన మహనీయుడు మహాత్మ జ్యోతిబా పూలే అన్నారు. ప్రతి ఏడాది పూలే జయంతి వేడుకలను రాష్ట్ర పండుగగా నిర్వహించుకుంటున్నామని అన్నారు. దేశంలో సబ్బండ కులాల సామాజిక మార్పు కోసం తన జీవితకాలాన్ని త్యాగం చేసిన మహనీయుడు అని కొనియాడారు. అణగారిన వర్గాల అభ్యున్నతితో పాటు లింగ వివక్షతను రూపుమాపేందుకు విశేష కృషి చేశారన్నారు. పూలే ఆశయ సాధన కోసం కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం మహిళల విద్యా ప్రమాణాలను పెంచేందుకు అధిక ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. పూలే ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని తిప్పన విజయసింహా రెడ్డి కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు శ్రీనివాస్ రెడ్డి, అన్నభీమోజు నాగార్జున చారి, ఇలియాస్, దైద సత్యం, దినేష్, రాజు, పెద్ది శ్రీనివాస్ గౌడ్, వార్డు కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నిరుపేదలకు అండగా ఉప్పల వెంకటేష్ చారిటబుల్ ట్రస్ట్ సాయం



**ఆమనగల్లు,ఏప్రిల్ 11,మన సాక్షి:**

ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డుకు చెందిన నసీం బేగం కుటుంబానికి మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ తన చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అండగా నిలిచారు.నిరుపేద కుటుంబం ఇల్లు నిర్మించుకోవడానికి అవసరమైన స్లాబ్ నిర్మాణానికి కావలసిన స్టీల్, సిమెంట్ను ఆయన 12వ వార్డు కౌన్సిలర్ నాగిళ్ళ జగన్ ద్వారా ఉచితంగా అందజేశారు. పేదల పట్ల వెంకటేష్ చూపుతున్న మానవత్వాన్ని అభినందించారు.

# శ్రీ చైతన్యలో ఉషస్సు పేరుతో ఫ్రెషర్స్ పార్టీ వేడుకలు

**కరీంనగర్ ఏప్రిల్ 11,మన సాక్షి :**



శ్రీ చైతన్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజికల్ సైన్సెస్ కళాశాలలో కొత్తగా చేరిన విద్యార్థులకు హృదయపూర్వక స్వాగతం పలుకుతూ "ఉషస్సు" పేరుతో ఫ్రెషర్స్ పార్టీని ఘనంగా నిర్వహించారు. ఈ వేడుక విద్యార్థుల ఉత్సాహంతో, వైవిధ్యభరితమైన సాంస్కృతిక కార్యక్రమాలతో అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమానికి కళాశాల చైర్మన్ శ్రీ ఎం. రమేష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, విద్యార్థులకు తన శు భాకాంక్షలు తెలియజేశారు. జీవితంలో ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని కృషి, పట్టుదలతో ముందుకు సాగితే విజయాలు సాధ్యమని ఆయన ప్రేరణాత్మకంగా తెలిపారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏ. ప్రసాద్ రాజు మాట్లాడుతూ, కొత్త విద్యార్థులు కళాశాల వాతావరణానికి త్వరగా అలవాటు పడుతూ తమ ప్రతిభను వెలికితీయాలని సూచించారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి కళాశాల అన్ని విధాలుగా సహకరిస్తుందని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విభాగాధిపతి డాక్టర్ పెద్ది కిషోర్, డాక్టర్ సిహెచ్ సంపత్ రెడ్డి, టిపిఓ డాక్టర్ కె చంద్రసేన చారి, అధ్యాపక బృందం డాక్టర్ ఎన్ శ్రీనివాస్, డాక్టర్ ఎస్ నవీన్ కుమార్, డాక్టర్ హరిత, డాక్టర్ బి రమేష్, మరియు అధ్యాపక బృందం ఇతర విభాగాల హెడ్స్, ఇన్చార్జ్లు సిబ్బంది సభ్యులు పాల్గొని విద్యార్థులను అభినందించారు. సీనియర్ విద్యార్థులు నూతన విద్యార్థులకు ఆత్మీయ స్వాగతం పలుకుతూ పాటలు, నృత్యాలు మరియు వినోదాత్మక కార్యక్రమాలతో వేడుకను మరింత రంజింపజేశారు.

Edited, Printed, Published and Owned by MALLE NAGI REDDY Printed at LAXMI PUBLICATIONS H.No. 28-891/9, Journalist Colony, Chinthapally X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana.and Published at H.no.. 28 - 891/9, Chinthapally Bypass X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana."Editor: MALLE NAGI REDDY. RNI NO. TELTEL/2022/83470. Cell: 9666924232. gmail Id: manasakshi.in@gmail.com.